VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ47

విశాలాంధ్ర

సంపుటి 27 సంచిక 78 | విజయవాడ 20—7—1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజంట్లద్వారా	పోస్టుద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-40
ఆరు నెలలు	55-20	58-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే వర్తించును.

1898 నుండి ప్రసిద్ధి గాంచిగోది పండిత్. డి.గోపాలాచార్యులవారి జీవామృతం ఆరోగ్యమునకు - బలమునకు ఆయుర్వేదాశ్రమం(స్త్రీ)ప్రయివేటుడ్ 100 జి.ఎన్.రోడ్ మదరాసు.17

705164

నియత్నాంకు సరాస సభ్యత్వం?

బరాస. జులై 19

నియత్నాం సోషలిస్టు రిపబ్లిక్‌కు ఐక్య రాజ్య సమితి సభ్యదేశంగా అనుమతించవలసిందిగా సర్వసభ్య సమావేశానికి సిఫారసు చేసే ఏకాభిప్రాయ తీర్మానాన్ని భద్రతా మండలి ఈ రోజు ఆమోదించగలదని విశ్వసించబడుతోంది

ఈ తీర్మానాన్ని ఛైనా, ఇండియా అనేక దేశాలు ప్రతిపాదించాయి.

వియత్నాం లోగడ రెండుసార్లు సభ్యత్వానికై దరఖాస్తు చేసింది అయితే అమెరికా వీటోవల్ల అది పరిందలేదు. ఈ పర్యాయం వీటో చేయరాదని కార్టర్ ప్రభుత్వం నిర్ణయించింది.

కొద్ది వారాల్లో ఘట్టంలో నిర్ణయం

ఎన్నికల్లో పాల్గొనడంపై

ఇస్లామాబాద్ జులై 19

అక్టోబరులో జరిగే ఎన్నికలలో పాల్గొనాలా లేదా అన్న విషయమై నిర్ణయానికి రావడానికి కొన్ని వారాలు పడుతుందని పాకిస్తాన్ మాజీ ప్రధాని జె. ఎ. భుట్టో అన్నారు.

తన పీపుల్స్‌పార్టీ నాయకులతో చర్చించిన తర్వాత దేశమంతటా పర్యటించి ప్రజల సలహా తీసుకున్న తర్వాత తన భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించుకుంటానని అయన్ను ముద్రలో కనుగొన్న సహచరులకు చెప్పినట్లు తెలియవచ్చింది.

అయితే తాను త్వరలో రంగంలో దిగుతానని కూడా ఆయన వారికి చెప్పినట్లు పాకిస్తాన్ టైమ్స్ తెలిపింది. అంతకుముందు ఏవరీందనేదు.

భుట్టోను ఆయన అనుచరులు ఏడుగుర్ని ప్రజాపక్ష సంఘటన అధ్యక్షులు మౌలానా ముఫ్తీ మహమ్మద్‌లను. ఆయన అనుచరులు ఏడుగుర్ని సైనిక కస్టడీ నుంచి త్వరలో విడుదల చేస్తారని భావించ బడుతోంది

మార్షల్ లా సైనికాధికారులు గురువారం జరిపిన ఆకస్మిక తనిఖీలో పెషావర్ సెక్యూరిటీ పోలీసుపై దర్యాప్తును ఉధృతం చేశారు. ఈ వేళ సుమారు 40 చోట్ల వరకు ఆలంతో పాటు ఈ సంస్థను సైన్యం వశమూనాలో పాల్గొంటారు. దాని అగ్ర నాయకులు మాజీ లైబ్రేరియన్ జనరల్ మనూర్ మహమ్మద్‌ను అరెస్టు చేశారు.

సైనిక ప్రభుత్వ సమీక్ష

జులై 5 న అధికారాన్ని సైనికం చేపట్టిన నాటి నుండి తమ ప్రభుత్వం తీసుకున్న చర్యలను పాక్ సైనిక మండలి విస్తృత సమీక్షించింది.

దేశంలో తాజా పరిస్థితిపై సైనిక పాలకుడు జియా-ఉల్-హక్ నిన్న దినోద్యోగులకి వివరించాడు.

పరదల్లో మృతులు

పాకిస్తాన్ పరదల్లో మృతుల సంఖ్య 41 కి చేరింది. కొత్తగా సంభవించిన పరదల్లో ఎందరెందరు మంది తనిపోయారు.

నెల్లూరుజిల్లా కోవూరు తహశీల్దారుపద్దకు 15వ తేదీన చేనేత కార్మికులు ప్రదర్శన జరిపినదృశ్యం

చేనేత కార్మికుల సమస్యలపై 26 వ తేదీ శాసనసభలో సమగ్ర ప్రకటన

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ తీర్మానానికి మంత్రి సమాధానం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 19

చేనేత కార్మికుల కోర్కెలపై ఈనెల 26 వ తేదీన సమగ్రమైన ఒక ప్రకటన చేస్తానని చేనేత పరిశ్రమశాఖ మంత్రి శ్రీ కె. వి. శేషయ్య నేడు శాసనసభలో ప్రకటించారు.

అంతకు ముందు కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ 329 వ నిబంధన క్రింద రాష్ట్రంలో చేనేత కార్మికులలో ప్రజ్వరిల్లిన ఆందోళనను, పరిస్థితిని దుర్కొంటున్న యిబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చి ప్రకటన చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

1975 నవంబరు నాటి ధరలను ముడి సరుకులను రంగు రసాయనాలకు నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వం పరపరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మిల్లులపై లెవీ విధించాలని సూచించారు

మంత్రి శ్రీ కె. వి శేషయ్య ప్రకటన చేస్తూ చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించటానికి రేపు ఢిల్లీలో దక్షిణాది రాష్ట్రాల చేనేత మంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు. ప్రధాన మంత్రితోను. వాణిజ్య మంత్రితోను ఈ సందర్భంగా రాష్ట్ర పరిస్థితినికూడా వివరిస్తానని చెప్పారు.

గ్రామీణ పారిశ్రామికాభివృద్ధి గూర్చి కేంద్ర ప్రభుత్వం నొక్కి వక్కాణిస్తున్నందున ఆదరణలో ఆసుపరించవలసిన స్పష్టమయిన రీతిని కూడా తెలుసుకొని వస్తానని శ్రీ శేషయ్య చెప్పారు.

ఈ మాసాంతంలో కొన్ని రకాల నూలు ధర రాష్ట్రంలో తగ్గిపోయిందని, అయినప్పటికి మార్కెట్టు లేదని వెల్లడించారు రంగులు రసాయనాలకు సంబంధించి దక్షిణాది రాష్ట్రాల మంత్రులు చేసిన తీర్మానం అమలుకు కేంద్రంతో మళ్ళీ చర్చిస్తామని చెప్పారు.

రాష్ట్రంలో పిల్లవున్న వస్త్రాన్ని కొనగోలు చేయటానికి ఎ.పి.ఓ. చర్యలు చేపడుతుంది. పైపేటు వ్యక్తుల నుండి కొనుగోలు చేసే పద్ధతిని విరుత్సాహపరచరిగించారు.

చేనేత కార్మికులకు ప్రభుత్వ ఏజన్సీలద్వారా సరఫరాలు

కేంద్రానికి విజ్ఞప్తిచేస్తూ శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 19

చేనేత కార్మికులపై మిల్లులు, దళారీలు దోపిడీ నిరోధించేందుకు నూలు, రంగులు, రసాయనాలు, తదితరాలను లెవీ చక్కెర పద్ధతిలోనే సేకరించి చేనేత కార్మికులకు రాష్ట్ర చేనేత సహకార ఎపెక్స్ సంస్థ, ఇంకా ఇతర ప్రభుత్వ ఏజెన్సీల ద్వారా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరే అనధికార తీర్మానాన్ని నేటి శాసనమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది.

దోవతులు, రంగుల చీరలు, తువ్వాళ్ళు, లుంగీలు, ఇతర వస్త్రాల ఉత్పత్తి చేనేత రంగానికి కేటాయిస్తూ చట్టం సవరించాల్సిందిగా కేంద్రాన్ని కోరాలని తీర్మానం పేర్కొంది. శ్రీ ప్రగడ కోటయ్య తీర్మానం ప్రతిపాదించారు.

తీర్మానంపై చర్చలో కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ కె. ఎల్. మహేంద్ర పాల్గొన్నారు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో అతి పెద్దదైన ఈ అసు పరిశ్రమను గుత్తి పెట్టుబడిదార్ల దయాదాక్షిణ్యాలకు వదిలి వేయరాని విమర్శించారు.

అక్షలాది పేదలకు జీవనాధారమైన చేనేత రంగానికి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఈ పని చేనేత కార్మికులకు అన్ని ఆర్థిక సంస్థల నుండి సహాయం ఇప్పించాలి. ప్రభుత్వ విధానాలు సమర్థవంతంగా లేవు. రు. 15 లక్షల విలువైన వస్త్రాలు నిల్వలు పేరుకుపోయాయని చెబుతనే వాటిని కొనుగోలు చేయాలని కోరారు.

అంతకుముందు తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ చేనేత కార్మికులు ఎదుర్కొంటున్నదయనీయ పరిస్థితులను శ్రీ ప్రగడ కోటయ్య సుదీర్ఘ ప్రసంగంలో వివరించారు.

శ్రీయుతులు చెంగల్‌రెడ్డి, రోశయ్య, పాలడుగు వెంకట్రావు తీర్మానాన్నిబలపరుస్తూ ప్రసంగించారు.

కొద్ది మార్పులతో తీర్మానాన్ని మంత్రి శ్రీ శేషయ్య అంగీకరించారు.

అనంతరం సభ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సమీక్షా కమిటీ

శ్రీ మహేంద్ర డిమాండ్ ఫలితం

హైదరాబాదు, జులై 19

నిర్బంధ పదవీ విరమణ పేరుతో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ అక్రమంగా 38 మంది అధ్యాపకులను తొలగించడంపై గత రెండు సంవత్సరాలుగా శాసన మండలిలో పదే పదే ఆ అంశాన్ని లేవనెత్తి శ్రీ కె. ఎస్. మహేంద్ర చేసిన ఆందోళనకు నేడు ఫలితం లభించింది. అత్యవసర పరిస్థితిలోనే ఉస్మానియా విశ్వ విద్యాలయ వైస్-ఛాన్సలర్ చర్యను నిరసిస్తూ వెంటనే సమీక్షా కమిటీ వేయాలని శ్రీ మహేంద్ర డిమాండ్ చేశారు. అతర్వాత ప్రశ్నలు. సాధారణతీర్మానాలు, విద్యాబిల్లులు ఇతర అంశాలపై చర్చలు ప్రసంగాల సందర్భంలో పదేపదే ఆయన ఈ అంశాన్ని లేవనెత్తుతూనే వున్నారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం అంగీకరించలేదు నేటి శాసనమండలి చర్చలలో కూడా ఆయన తిరిగి ఆ అంశం పేర్కొన్నారు.

శ్రీ మహేంద్ర ఈ అంశాన్ని అనేక మార్లు చెప్పడాన్ని ముఖ్యమంత్రి తన సమాధానంలో ప్రస్తావించి, ఉస్మానియాలో కూడా సమీక్ష కమిటీని నియమిస్తానని ప్రకటించాడు. అధ్యాపకులు వేసిన రిట్ పిటిషన్‌లు కోర్టులో వున్నాయని ఆ అవరోధం లేకపోతే తాను చర్య తీసుకొంటానని అయన అన్నారు. (వి. వి.)

ప్రవేశ పరిక్షల నిర్వహణపై పునఃపరిశీలన

శాసనసభలో సభ్యుల తీవ్రవిమర్శల ఫలితంగా విద్యామంత్రిహామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 19

రాష్ట్రంలో వృత్తి విద్యతోసహా ఇతర విద్యాలయాలలో ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షను ఉన్నత విద్యాలయ ఉపాధ్యక్షుల సదస్సులో పునఃపరిశీలిస్తామని విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ శాసనసభలో హామీ యిచ్చారు

ప్రశ్నోత్తరాల సమయంలో ప్రవేశ పరీక్షల నిర్వహణపై శ్రీ మందపాటి నాగిరెడ్డి సి.పి.ఐ అడిగిన ప్రశ్నకు అనుబంధంగా పలువురు సభ్యులు ప్రవేశ పరీక్షలను మారిన పరిస్థితుల దృష్ట్యా లోగిందాలని ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రవేశపరీక్షలు అక్రమాలకు అస్కారం కల్పిస్తున్నాయి. ప్రభుత్వం వీటిని ఎత్తివేస్తూ విధాన ప్రకటన చెయ్యాలని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ కోరారు. ప్రవేశ పరీక్షలు అవమానకరమైన పద్ధతిగా మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఓంకార్ వెల్లడించారు. ఒక ఆశయంలేని ఫ్యాషన్‌గా ఇదితయారయిందని శ్రీవిశ్వంకరరావువెంకట రత్నం [జనతా] తెలియచేశారు.

విశ్వ విద్యాలయాలు స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ యినందున సెనేట్, సిండికేట్‌లు ప్రవేశ పరీక్షలను నిర్వహించాలని అభిప్రాయ పడ్డాయి, నిర్వహిస్తున్నాయి.

వైస్-ఛాన్సలర్ల సదస్సులో ఈ విషయంపై పునఃపరిశీలన జరుపుతామని విద్యాశాఖ మంత్రి తెలియ చేశారు.

జనతాపక్ష నాయకులు శ్రీ అయ్యపురెడ్డి, ప్రవేశ పరీక్షలలో "గోలమాలు" జరుగుతుందని అన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించే పబ్లిక్ పరీక్షలపై నమ్మకం లేకనే దేశా ఫలితాలు వచ్చిన తరువాత నూతన కోర్సులను పెట్టే మధ్య సమయంలో విద్యార్థి పాలాలను మూసిపెయ్యాడనే అభిప్రాయంతోనా ప్రవేశ పరీక్షలు నిర్వహించే దని ప్రశ్నించారు.

విద్యావిధానం పగ్లక్ విధానంగా మారిపోయిందని శ్రీ విజయ శీఘమణి అన్నారు.

ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని అభిప్రాయపడిన కాలం పోయింది. నేడు పరీక్షలు నిష్టగా జరుగుతున్నాయి అందరూ నిర్లక్ష్యం చేస్తున్నారు మారిన పరిస్థితుల దృష్ట్యా నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా శ్రీ మందపాటి నాగిరెడ్డి, శ్రీ చేకూరి కాశయ్య తదితరులు విజ్ఞప్తి చేశారు

శాసనమండలి కమిటీ ఏర్పాటు

హైదరాబాదు జులై 19

హరిజనుల గృహాల నిర్మాణాలలో జరిగిన అవకతవకలను విచారించేందుకు శాసన మండలి సభ కమిటీకి శ్రీ ఎ. చక్రపాణి అధ్యక్షులుగా పుంటారని చైర్మన్ శ్రీనివర్తి వెంకట సుబ్బయ్య నేడు ప్రకటించాడు

కమిటీని నియమించాలని నిన్న నిన్న నిర్ణయించిన కమయం పాఠకులకు విదితమే. కమిటీలో శ్రీయుతులు బిక్కయ్యర్ దాస్, రొ శయ్య, మాజీక్యాలరావు వై. వి కృష్ణారావు పుంటారు. ప్రధాన ప్రతిపక్షమైన జనతాపార్టీకి ప్రాతిధ్యం యివ్వాలని శ్రీ యజ్ఞనారాయణ కోరగా పరిశీలించి నిర్ణయిస్తామని శ్రీ వివర్తి అన్నారు. [వి. వి.]

సానుభూతితో నిర్బంధ పదవీ విరమణ కేసుల పరిశీలన

—శాసనమండలిలో ముఖ్యమంత్రి హామీ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, జులై 19

నిర్బంధ పదవీ విరమణ చేయించిన ఉద్యోగులందరికీ సంబంధించిన కేసులను తిరిగి సానుభూతితో పరిశీలించి నిర్ణీత కాల పరిమితిలోగా నిర్బంధాలు తీసుకున్న అన్యాయాలు జరిగిన వారిని తిరిగి ఉద్యోగాలలో నియమిస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ శాసనమండలిలో ప్రకటించారు.

నిర్బంధ పదవీ విరమణల విషయమై సభలో అరగంటసేపు జరిగిన చర్చకు జవాబిస్తూ, ఇప్పటివరకు విచారించి తిరస్కరించిన కేసులను కూడా తిరిగి పరిశీలించడానికి అంగీకరించారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో నిర్బంధ పదవీ విరమణల విషయమై పరిక్షా కమిటీని వేయడానికి అంగీకరించారు.

శ్రీ టి.ఎ.ఆర్. విఠల్‌ఉస్మానియాశాస్త్రీయ వైస్ ఛాన్సలర్‌గా ఆగస్టు 1 న పదవీ బాధ్యతలు స్వీకరించగానే ఇద్దరు రిటైరయిన ప్రొఫెసర్‌లతో ఈ పరిక్షా కమిటీని ఏర్పరుస్తారని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్బంధ పదవీ విరమణలకు, అత్యవసర పరిస్థితికి ఏమీ సంబంధంలేదని. అత్యవసర పరిస్థితికి ముందే ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి అక్రమాలను పోగొట్టేందుకు అనుభవజ్ఞులైనవారిని తొలగించాలనే వుద్దేశం వున్నట్లు తాను ప్రకటించానని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అనుభవజ్ఞులైనవారిని తొలగించడం అత్యవసరమన్నారు.

శ్రీ మహేంద్ర డిమాండ్

చర్చలో శ్రీ మహేంద్ర పాల్గొంటూ నిర్బంధ పదవీ విరమణకు సంబంధించి ఎలాంటి నిర్ణీత మార్గదర్శక సూత్రాలు పెట్టనందున యిది నిరంకుశ అధికారులు ఇష్టానుసారిగా ప్రవర్తించడానికి దారి తీస్తుందని తాను అత్యవసరపరిస్థితి కాలంలోనే హెచ్చరించిన సంగతిని గుర్తు చేశారు.

సమీక్ష కమిటీలో విచారణ జరిపే సందర్భంలో తొలగించబడిన ఉద్యోగులు కూడా హాజరయి తమసమాధానం చెప్పడానికవకాశమివ్వాలని కోరారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయంలో 38 మంది అధ్యాపకుల రిపోర్టుపై సమీక్షకమిటి వేయాలన్న తమ డిమాండ్‌ను పునరుద్ఘాటించారు.

చర్చను శ్రీ రాఘవాచారి [టీచర్స్] ప్రారంభిస్తూ ఈ విషయాన్ని ప్రభుత్వ కార్యదర్శులకు పెట్టకూడదని అక్కడ వివరీత జాప్యం జరుగుతుందని అన్నారు.

శ్రీ యజ్ఞనారాయణ (జనతా) ఇదివరకు తిరస్కరించిన కేసులను కూడా పునఃపరిశీలించాలని కోరారు.

శ్రీ కిదారాజు (కాం) ఏయిడెడ్ పాఠశాలలో తొలగించిన 160 మంది టీచర్లకు న్యాయం కలుగచేయాలన్నారు.

శ్రీయుతులు రామచంద్రయ్య, చెంగల్‌రెడ్డి ప్రగడ కోటయ్యలు మాట్లాడుతూ నిర్బంధంగా రిటైర్ చేసినవారిలో అన్యాయం జరిగినవారికి సానుభూతితో పరిశీలించి న్యాయం చేకూర్చాలన్నారు.

పోటీలేకుండా శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక

21న అధికార ప్రకటన

న్యూఢిల్లీ, జులై 19

భారత రాష్ట్రపతిగా శ్రీ నీలం సంజీవరెడ్డి, పోటీ లేకుండా ఎన్నిక కానున్నారు: నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అయిన జులై 21 సాయంత్రం 3 గంటల తరువాత శ్రీ సంజీవరెడ్డి ఎన్నికైనట్లు అధికారయంత్రంగా ప్రకటిస్తారు.

నామినేషన్ల పరిశీలనలో శ్రీ సంజీవరెడ్డి నామినేషన్ మాత్రమే క్రమంగా వున్నట్లు తెలిసిన రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ ఆర్ సింగ్‌రోలీ తెలిపారు

21 నామినేషన్లు క్రమంగా [illegible] తిరస్కరించారు మొత్తం 26 [illegible] దాఖలు చేయబడ్డాయి. [illegible] రెడ్డి పేరుతో దాఖలు చేయబడ్డాయి.

'79 కి గోదావరి బ్యారేజీ. '81 కి సాగర్ నిర్మాణం పూర్తి

శాసనమండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, జులై 19

1979 జూన్ నాటికి గోదావరి బ్యారేజ్ 1981 నాటికి నాగార్జునసాగర్ పూర్తి అవుతాయని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు శాసనమండలిలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో జవాబిస్తూ ప్రపంచ బ్యాంకు నుండి సహాయం కోసం మన రాష్ట్రం కూడా అనేక ప్రాజెక్టులను సమర్పించిందని, అయితే మన రాష్ట్రం నీటి పారుదల, విద్యుత్ పథకాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తోందని ఆయన అన్నారు.

ఏటా రు. 40 కోట్లదాన్నవరుపెడితే అనుకున్న ప్రకారం 1981 నాటికి నాగార్జునసాగర్ పూర్తి అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. రు. 20 కోట్లు అదనపు అయ్యే విధంగా కార్పొరేషన్ ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకు సహాయం కోరేందుకు కేంద్రంతో మన రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుందని కూడా ముఖ్యమంత్రి వెల్లడించాడు.

విద్యుత్ ప్రాజెక్టులకు 4 కోట్ల 64 లక్షల అమెరికన్ డాలర్లు, వ్యవసాయ పరపతి పథకాలకు 2 కోట్ల 44 లక్షలు. పోలంపాడు ప్రాజెక్టుకు 3 కోట్ల 90 లక్షలు అమెరికన్ డాలర్లను ప్రపంచ బ్యాంకుకు చెందిన ఐ. డి. ఎ. మంజూరు చేసిందన్నారు.

విద్యుత్ ప్రాజెక్టులలో 2 కోట్ల డాలర్లు కొత్తగూడెం మొదటిదశకు 1 కోటి 40 లక్షలు రెండవ దశకు 26 లక్షలు మొదటి ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు. మరో 98 లక్షలు రెండవ ప్రాజెక్టుకు అందాయన్నారు.

1976 డిసెంబర్ 31 నాటికి పోలంపాడు కింద రాష్ట్రం ఖర్చుపెట్టి 69 కోట్లలను కేంద్రం 7 కోట్ల [illegible] 5 కోట్ల తరహా [illegible] ప్రభుత్వం విడుదల చేసింది. రెండు కోట్ల 80 లక్షలు కడపు నిధారణ నిధిగుండి, 54 కోట్లు రాష్ట్ర ప్రణాళికలకు చేర్చి పెట్టిందామన్నారు.

ప్రపంచబ్యాంకు సహాయంపై మరో ప్రశ్నకు మధ్య శాఖామంత్రి ముఖ్యమంత్రి జవాబిస్తూ విశాఖపట్నం, విజయవాడ చేపలరేవుల విస్తరణకి సహాయంపై ప్రపంచ బ్యాంకు అధ్యయనం మరోసారి పర్యటించాకనే వివరాలు తెలుస్తాయని అన్నారు.

కాకినాడ రేవును కేంద్రం చేపట్టాలని దన్నారు.

విశాఖ చేపల రేవుకు రు 22 కోట్లు, విశాఖపట్నం రేవుకు రు 11 కోట్లు అవసరమని అందరూ వేసినట్లుతెలిపారు

కర్నాటక ప్రభుత్వ విజ్ఞప్తికి సుప్రీంకోర్టు తిరస్కృతి

గ్రోవర్ కమిషన్‌పై

న్యూఢిల్లీ జులై 19

గ్రోవర్ కమిషన్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం గత మే 23 న చేసిన ప్రకటన తమలను నిలుపుచేయాలంటూ కర్నాటక ప్రభుత్వం పెట్టుకున్న దరఖాస్తును సుప్రీం కోర్టు నేడు తిరస్కరించింది

కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు అయన మంత్రివర్గ సభ్యులు కొందరిపై గల అవినీతి, అక్రమాలపాలం అందు వీరికి కేంద్రంలోని అధికారులకు ఏ ఏ సంబంధాలు ఏ ఏ సంబంధాలు కలిగి వున్నాయి అనే విషయాలపై విచారణ జరిపేందుకు గ్రోవర్ కమిషన్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది.

దేవాదాయ, ధర్మాదాయ కౌలుదార్ల హక్కులసాధనకై సెప్టెంబరు 1 నుండి ప్రత్యక్ష కార్యాచరణ

రాజమండ్రిలో జరిగిన ద్వితీయ మహాసభ పిలుపు

రాజమండ్రి జులై 18

దేవాదాయ, ధర్మాదాయ. వక్ఫ్ భూముల కౌలుదార్ల సమస్యలను ఆగస్టు అఖరులోగా పరిష్కరించకపోతే సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపు నివ్వాలని ఇక్కడ జరిగిన దేవాదాయ ధర్మాదాయ వక్ఫ్ భూముల కౌలు రైతుల ద్వితీయ మహాసభ పిలుపిచ్చింది.

జులై 16 17 తేదీలలో శ్రీ ఉమా రామలింగేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ద్వితీయ మహాసభలో దేవాదాయ ధర్మాదాయ, వక్ఫ్ భూములు వాస్తవంగా సాగు చేసుకుంటున్న కౌలు రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించిన అనంతరం ప్రత్యక్ష కార్యాచరణకు పిలుపిచ్చింది.

కౌలుదారీచట్టంలో అనుకూలమైన అంశాలను ఉపయోగించుకొని కౌలుదార్లను తొలగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించాలి. అందుకై కౌలుదార్లు సమైక్యంగా పోరాటాలు జరపాలని మహాసభ జ్ఞప్తి చేసింది ఈ పోరాటానికి యితర రైతులు. వ్యవసాయ కార్మికులు, జానపద సభ్యులు తోడ్పాటును అందచేయాలని మహాసభ విజ్ఞప్తి చేసింది.

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు యితర భూముల రైతులకిచ్చే రిమిషన్‌ను దేవాదాయ భూములు కౌలు చేసుకుంటున్న రైతులకు కూడా వర్తింప చేయాలని, యీ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయాలని మహాసభ కోరింది.

మధ్య దళారీలకు భూములు దఖలు పడకుండా వాస్తవిక సాగుదార్లకు మాత్రమే దేవాదాయ, ధర్మాదాయ భూములను న్యాయమయిన రేట్లకు కేటాయించాలి. భూగరిష్ట పరిమితి చట్టంలో పేర్కొన్న ప్రకారం కుటుంబాన్ని ఒక యూనిట్‌గా పరిగణించి వాస్తవిక సాగుదార్లకు 5 ఎకరాలమాగాణి లేక 10 ఎకరాల మెట్టభూమి వరకు కేటాయించాలి. అంతకుమించి వున్న భూములను పేదలకు, వ్యవసాయ కార్మికులకు యివ్వాలి.

కౌలు రైతుల కోర్కెల సాధనకు రైతు సంఘం, కౌలుదారీ చట్టవిధులతో కమిటీలను ఏర్పాటు చేయాలని మహాసభ నిర్ణయించింది.

శ్రీ వై. వి. కృష్ణారావు ప్రారంభోపన్యాసం

మహాసభలను తొలగోజున ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ వై. వి. కృష్ణారావు రైతులను యీ సంస్థలు పీడిస్తున్నాయని ప్రారంభిస్తూ దేవాదాయ, ధర్మాదాయ భూములను కౌలు చేసుకుంటున్న రైతులకు ఎటువంటి రక్షణలు లేవు పరిస్థితి యీనాడు వున్నదని చెప్పారు.

ఈపరిస్థితిని అధిగమించేందుకు, హక్కుల సాధనకు పరిమయిన ఐక్యరైతు ఉద్యమాలు ఎంతయినా అవసరమన్నారు. ఐక్యరైతు ఉద్యమాల ద్వారానే గతంలో నాదించిన జమిందారీ రద్దు చట్టం, కౌల్దారీ చట్టాలను అయన ప్రస్తావించారు. న్యాయమయిన కోర్కెలు, హక్కులు సాధనకు కృత నిశ్చయంతో రంగంలోకి దిగాలని, అపరమైతే న్యాయాలనుకూడా వెనుదీయరాదని ఉద్బోధించారు.

ఈ పోరాటానికి యితర రైతులు, వ్యవసాయ కార్మికులు, విపర రాజకీయ పార్టీల తోడ్పాటును పొందాలని సూచించారు.

మహాసభకు పశ్చిమ గోదావరిజిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ సంకు అప్పారావు అధ్యక్షత వహిస్తూ, దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ దోస్తుల క్రిందగల 5 లక్షల ఎకరాల భూముల కౌలు రేట్లను వేలాలపెట్టి రైతులను యీ సంస్థలు పీడిస్తున్నాయన అన్నారు.

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకట్రామరాజు స్వాగతం చెబుతూ మహాసభ అన్యాయాలను విజయవంతం చేసేందుకు రైతాంగం సమాయత్తం గావాలని విజ్ఞప్తి చేశారు.

రైతునాయకులు శ్రీయుతులు కె. సత్యనారాయణరెడ్డి (పశ్చిమ గోదావరి), చాగిరెడ్డి (ప్రకాశంజిల్లా), కె. వి. జగిరెడ్డి (కడప), కోమగంటి గోవిందరావు (విశాఖజిల్లా) రెడ్డి కొండలరావు, ముళ్ళపూడి సూర్యనారాయణ (తూర్పుగోదావరి జిల్లా)లు పదికనలంకరించారు.

శ్రీ రాజేశ్వరరావు ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్ హెచ్. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ మొత్తం భూసమస్యతో దేవాదాయ, ధర్మాదాయ భూముల సమస్య ముడిపడి వున్నదని, దానిని పరిష్కరించేందుకు దున్నేవాడికే భూమిఅనేదే ఏకైక మార్గమన్నారు.

దేశపురోగతికిపారిశ్రామికాభివృద్ధిలోదాటు

(మిగతా 3 వ పేజీలో)

విశాలాంధ్ర

1977 జులై 20 బుధవారం

హరిజనుల గృహాల నిర్మాణంలో బాధ్యతారహిత వైఖరి

భారతదేశ జనాభా ప్రతి సంవత్సరం కోటికిపైగా పెరుగుతున్నది. ఇతర అన్ని అవసరాల మాదిరిగానే గృహ వసతి కూడా నానాటికీ తీసికట్టు నాగంబొట్లు అన్న చందంగా వున్నది. పట్టణ ప్రాంతాలు, గ్రామ ప్రాంతాలు అనే తేడా లేకుండాపోయి ప్రధానంగా హరిజనులు, యితర బలహీనవర్గాల ప్రజలు గృహవసతికి సంబంధించి నానా అవస్థలు పడుతున్నారు. ఒక్కో పూరిపాకలో నాలుగైదు కుటుంబాలవారు, వారి పిల్లలు యమయాతనలు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. అలాగే అద్దెలు గూడా చుక్కలు చూస్తున్నాయి. ఈ పరిస్థితిని తొలగించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదవారికీ, బలహీన వర్గాలకు కొంచెం నీడకల్పించే చర్యలు చేపట్టాయి హౌసింగ్ బోర్డులవంటి వాటిని ఏర్పాటుచేసి గృహనిర్మాణ పనులను అప్పగించాయి. అదే విధంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు జీవితభీమా సంస్థవంటి ఆర్థిక సహాయ సంస్థలనుండి రుణాలు తీసుకొని హరిజనులు, యితర బడుగువర్గాల వారికి గృహ వసతులను మెరుగుపరుస్తున్నాయి.

కానీ ఈ గృహనిర్మాణ వ్యవహారాలలో అ సవ్యస్థ విధానాలు, బాధ్యతారాహిత్యమైన వైఖరులు గమనిస్తే పేద వర్గాలపట్ల ఎలాంటి నిర్లిప్తత, ఉదాసీన ధోరణులు ఉన్నాయో అర్థం అవుతాయి. 10 కోట్ల రూపాయలు వ్యయంచేసి నిర్మించిన 50 వేల గృహాలలో దాదాపు 3 వేల 500 గృహాలు నివాస యోగ్యంగా లేవంటే ఎవరు దానికి బాధ్యులు. నిర్మాణం పూర్తిఅయినా యింకా గృహప్రవేశం చేయడానికి ఏ మాత్రం వీలులేకుండా వున్నాయంటే యీ నిర్మాణ వ్యవహారాలు చూసినవారికి ఏ కొంచెం అయినా సాంఘిక బాధ్యతవున్నదా? అన్ని కుంభకోణాల మాదిరిగానే బలహీన వర్గాలకు నీడను కల్పించే పనుల్లోకూడా "కుంభకోణాలు" జరుగుతుంటే ఎవరికి పట్టదా? రాష్ట్ర శాసనమండలిలో పలువురు సభ్యులు డిమాండ్ చేసిననమీదట హరిజనుల గృహాల నిర్మాణంలో అవకతవకలపై దర్యాప్తుకు సభా కమిటీని వేయడం యిప్పటికైనా మంచి చర్య. ఈ విధంగా తెరవెనుక భాగోతం బయటపడుతుంది.

అసలు బలహీన వర్గాలకు సంబంధించి జరిగే గృహ నిర్మాణం లేదా యితర సంక్షేమ కార్యక్రమాలపను ఏవో కొంత మంది పాలకపార్టీ బాధ్యులకు, నిరంకుశులైన అధికారులకు అప్పగించడం మానుకొని, ప్రభుత్వ ప్రతినిధులతోపాటు అన్ని రాజకీయ పార్టీల, యితర సంస్థల ప్రతినిధులకు కూడా తగు భాగస్వామ్యం కలిగించి ఎలాంటి అవినీతి చర్యలకు అవకాశం లేకుండా చేయడం మంచిది. అలాంటి 'నిఘా' భాగస్వామ్యం వుంటేనే సంఘ వ్యతిరేక శక్తుల ఆటకట్టేది. అలాగే ఈనాడు బలహీన వర్గాలకు ఇతోధికంగా ఇండ్లస్థలాలు యిచ్చి, వారి ప్రయోజనాలు సంరక్షించడానికి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. వేలకొలది ఇండ్లస్థలాలు యిచ్చామని లెక్కలు బయటపెట్టడమే గాకుండా వారికి పట్టాలు, రుణాలు యితర సహాయం చేయడం అవసరం. అదే విధంగా భారతదేశానికి ఆదర్శప్రాయమైన కేరళ లక్ష గృహాల పథకంవంటి దానిని అమలుపరచడానికి రాష్ట్రప్రభుత్వం చర్యలుతీసుకొనినమాజంలో అట్టడుగున పడివున్న వారికి 'నిలువనీడ' కల్పించడం ఎంతైనా మంచిది.

నాలుగు నెలల్లో 402 సమ్మెలు, 84 లాకౌట్లు

న్యూఢిల్లీ, జులై 19

ఈ సంవత్సరం జనవరి - ఎప్రిల్ మధ్యకాలంలో 402 సమ్మెలు జరగగా 84 లాకౌట్లు జరిగాయి. కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖ నుండి అత్యధికమైన అనందాన్ని పూర్తి సమాచారం ఈ విషయాన్ని వెల్లడించింది.

వివిధ రాష్ట్రాలలో లాకౌట్ల వల్ల 11 లక్షల 7 వేలమంది కార్మికులు నష్టపడ్డారు. ఒక్క పశ్చిమ బెంగాల్‌లోనే 57 లాకౌట్లు జరిగాయి. పరిశ్రమల్లో 9 లక్షల 31 వేల మంది కార్మికులు నష్టపడ్డారు. ఆ తరువాతి స్థానం తమిళనాడుకు లభించింది. అందు లాకౌట్లు జరిగాయి. 87,882 మంది కార్మికులు నష్టపోయారు. బిహార్‌లో ఐదు లాకౌట్లు జరిగి 50 944 మంది కార్మికులు నష్టపడ్డారు. కేరళలో 4, రాజస్థాన్‌లో 3, మహారాష్ట్రలో 3. గుజరాత్ కర్నాటక, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కటి చొప్పున లాకౌట్లు జరిగాయి.

402 సమ్మెలకుగాను 241 సమ్మెల వల్లనే ఉత్పత్తి నష్టం రు 13.12 కోట్లు వుందని అందనా లాకౌట్లవల్ల నష్టంగూర్చిన సమాచారం అందలేదు.

అత్యధిక సమ్మెలు - అంటే 69 మహారాష్ట్రలో, తమిళనాడులో 50 సమ్మెలు జరిగాయి తమిళనాడు కన్నా మరి రెండు ఎక్కువ సమ్మెలు బీహార్‌లో జరిగినా ఉత్పత్తి నష్టాన్ని పరిగణనలోకి తీసుకుంటే వాటి ప్రభావం తక్కువగానే వుంది ఈ నాలుగు నెలల్లో సమ్మెలు కొంత హెచ్చుగా జరిగిన మరి రెండు రాష్ట్రాలు కర్నాటక, గుజరాత్.

ఇంకా ఆంధ్రప్రదేశ్‌లో 10, గుజరాత్‌లో 19: హర్యానాలో 10, కర్నాటక 20, కేరళ 21, మధ్యప్రదేశ్ 28, ఒరిస్సా 3, ఉత్తరప్రదేశ్ 29, పశ్చిమ బెంగాల్ 39, గోవా 7, పుదుచ్చేరి 6 చొప్పున సమ్మెలు జరిగాయి.

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన 39 సమ్మెల వల్ల ఉత్పత్తినష్టం రు. 3 లక్షల 60 వేలు. అంటే చిన్న చిన్న సమ్మెల్లో సమ్మెలు జరిగాయన్నమాట. (ఐ. పి. ఏ.)

శాతవాహన కాలేజి నూతన కార్యవర్గం

విజయవాడ, జులై 19

శాతవాహన కళాశాల పాలకవర్గ జనరల్ బాడీ సమావేశం ఇటీవల జరిగింది.

పాలకవర్గ అధ్యక్షులుగా శ్రీ కేశవలింగం మనోహర్, ఉపాధ్యక్షులుగా శ్రీ డి. యన్. రాజు, కార్యదర్శిగా శ్రీ సి. కృష్ణమూర్తి కోశాధికారిగా శ్రీ యన్. రాజారావు మరో ముగ్గురిని కార్యవర్గ సభ్యులుగా సమావేశం ఎన్నుకుంది.

పెట్టుబడిదారీ అనుకూల విధానాలతో

జనతా ప్రభుత్వం ధరలను అదుపు చేయగలదా?

జనతా ప్రభుత్వం అధికారంలోకివచ్చిన వెంటనే ప్రధాన మంత్రి పదవి చేపట్టిన శ్రీ మొరార్జీ దేశాయి ధరలను తగ్గిస్తామని హామీ యిచ్చారు. అటుపిమ్మట ప్రతిరెండు రోజులకు ఒకసారి. స్వచ్ఛందంగా ధరలు తగ్గించాలని వర్తకులకు శ్రీ మొరార్జీనిన్నపాలు, విజ్ఞప్తులు మొదలుపెట్టారు. ఆ తరువాత యీ మూడు నెలల కాలంలోను ధరల తగ్గింపు విషయంలో జనతా ప్రభుత్వ మంత్రులు జనతా పార్టీ నాయకులు నిత్యం ధరలు తగ్గిస్తాం. అదుపులో పెడతాం. అని అరచేతిలో స్వర్గం చూపించినట్లు చెబుతూనే ఉన్నారు.

కానీ ధరలు తగ్గలేదు సరికదా ఆరోజుకారోజు పెరిగిపోతూనే ఉన్నాయి.

ఇటీవల సమాచార వార్తా సంస్థ వేసకించిన సమాచారాన్ని ఆనుసరించి ఒక్క పండ్ల మినహా మిగిలిన నిత్యజీవితావసర సరుకుల ధరలన్నీ పెరుగుతూనే వున్నాయి. ప్రభుత్వం తయారుచేసిన లెక్కలే యీవిషయాన్ని ధృవీకరిస్తున్నాయి.

పారిశ్రామికాభివృద్ధికాక ఆర్థిక సంక్షోభాదుడు తయారుచేసిన ఈ దిగువ లెక్కలను బట్టి ధరలు ఏవిధంగా పెరుగుతూ వచ్చాయో అర్థమవుతుంది.



టోకు ధరల సూచి

	1976 జూన్	1977 ఎప్రిల్	1977 జూన్
ఆహార పదార్థాలు	154 6	171.1	173 3
ఆహారధాన్యాలు	146.0	156 5	165 0
తృణధాన్యాలు	149 7	156 3	160 5
పప్పులు	127 3	166 6	187 1
పళ్ళు, కాయగూరలు	163 8	179 2	184 1
పాలు, పాల పదార్థాలు	150 4	157.1	155 4
గుడ్లు, చేపలు, మాంసం	179.8	180 9	188 8
మసాలా దినుసులు	151.9	177 9	172 8
ఇతర ఆహార సరుకులు	176.9	279 3	250 4
ఆహారేతర సరుకులు	149 0	183 3	188 6
వంటచెరకు,విద్యుచ్ఛక్తి, కండెనసైల్ లాంటి	229.7	233 0	232 4
పారిశ్రామిక సరుకులు	170 8	178 6	181 4
వంటనూనెలు	109 1	175 2	185.0
ఇంధనాలు	147.1	168 3	170 6

(1970 – 71 = 100)

1976 జూన్‌తో పోలిస్తే, 1977 ఎప్రిల్ నెల నాటికి అనగా పది నెలలకు ధరలు తదేతరంగా పెరుగుతూ వచ్చాయి. అదే విధంగా 1977 జూన్‌కు అనగా సంవత్సర కాలానికి ధరలు మరింతగా పెరిగిపోయాయి.

ఆహార పదార్థాలు 20 పాయింట్లు వరకు ఆహారేతర సరుకులు సుమారు 40 పాయింట్ల వరకు పెరిగి పోయాయి. అన్నిటి కంటె ఎక్కువగా వంట నూనెలు 74 పాయింట్లు పెరిగాయి. ఇప్పటి 23 ధరలు పెరుగుదలకు ప్రధానకారణాలని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాధినేతలు కూడా ఇంచుమించు ఇవే కారణాలు చెబుతూ వచ్చారు. ఉత్పత్తి అధికం చేయండి, ధరలు తగ్గిపోతాయి అని చెప్పేవారు అభివృద్ధిపొందుతున్న ఆర్థికవ్యవస్థలో ఎంతోకొంత ద్రవ్యోల్బణం తప్పదనీ అందుచే ధరలు పెరగడం కూడా అనివార్యమనీ చెబుతూ వచ్చారు.

అంతే కాకుండా అవసరాలు తగ్గించుకోండి, వారానికి ఒక పూట తిండి మానివేయండని అంటూ ఉండేవారు.

ఇవన్నీ కేవలం బూటకమనీ, కంటి పొగులని ఈ 30 సంవత్సరాలలో రుజువైంది ధరలను తగ్గించడంలో కాంగ్రెసు ప్రభుత్వం విఫలమైంది.

ఈ 30 సంవత్సరాలలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇతర నిత్యజీవితావసర సరుకుల ఉత్పత్తి అదే విధంగా పారిశ్రామికోత్పత్తి పెరిగిందే కాని తగ్గలేదు. ఉత్పత్తి పెరిగిన మేరకైనా ధరలు తగ్గుముఖంపట్టాయా అంటే లేదు. పైపెచ్చు లోనున్న కొద్ది నిల్వంత పాడుపు వర్తకుల ద్వారా అత్యధిక సంఖ్యాక గ్రామీణ ప్రజల జీవనప్రమాణాలను వారి కొనుగోలు శక్తిని ప్రభుత్వం అదుపులేకపోవడానికి ప్రధాన కారణం.

పంపిణీ వ్యవస్థ ప్రైవేటు రంగం అదీనంలో ఉన్నంత వరకు పరుగులను ధారంగా వారు తమ చేతుల్లో పెట్టుకొన్నంత వరకు ధరల యంత్రాంగాన్ని ప్రభుత్వం ఒక్కనాటికీ అదుపులో ఉంచలేదు.

శ్రీ మోహన్‌ధారియా ఇటీవల పదే పదే తమ ఉపన్యాసాలలో పంపిణీ వ్యవస్థను మెరుగు పరుస్తామనీ బలపరుస్తామనీ అంటున్నారు కాని ఆహార ధాన్యాలు పప్పులు, కొన్ని రకాల నిత్యావసరాలు వనస్పతి తదితర నిత్యజీవితావసర సరుకులు ఉత్పత్తిదారుల దగ్గర నుంచి నేరుగా వర్తకులు, దళ్లవ్యాపారులు, విల్వరాయలు పంపిణీ కాలంలో తిక్కున్న ధరలకు కొనేసే. నిల్వచేసి ఆ తదనంతర మార్కెట్లో కృత్రిమ కొరతలు కల్పిస్తూంటే ప్రభుత్వం తన్నుగంపి చూడవలసిందేగాని ఏమి చేయగలదు? నిర్ణీత ధరలకు పంపిణీకి పరుపులు ఎక్కడ నుండి లభిస్తాయి.

పైపెచ్చు జనతా ప్రభుత్వం ఆహార మండలాలను రద్దు చేసి, ఆహార ధాన్యాల స్వేచ్ఛా వినిమయానికి ప్రవేశపెట్టింది. గోదావరి లేకనే పాకిస్తాన్ ధాన్య పేకరణకు పలాంగొట్టింది.

టోకు వర్తకం స్వాధీన పరచుకోవాలి

అందుచే ప్రభుత్వం ధరలు తగ్గించాలంటే అధిక లాభార్జనపరుల అదుపు కట్టిందాలంటే ఆహార ధాన్యాలు, ఇతర నిత్యజీవితావసరాల టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలి. నేటి జనతాపార్టీ ప్రముఖులలో ఒకరైన శ్రీ ఆశోక్ మెహతా 1950 దశకంలో ప్రభుత్వం నియమించిన ఒక పరిశీలక కమిటికి అధ్యక్షుడు వహించుతూ ఆహార ధాన్యాల టోకు వ్యాపారం జాతీయం చేయాలని సిఫారసు చేశారు. నాటికీ నేటికీ అది అమలుజరగలేదు. కాంగ్రెసుప్రభుత్వం గోధుమ టోకు వ్యాపారం స్వాధీనపరచుకుని భూస్వాములు, గ్రామీణ ధనాఢ్య వర్గాల వత్తిడి వలన దానికి తిలోదకాలిచ్చింది.

ఇప్పుడు జనతా ప్రభుత్వం ఈ రకమైన అరికట్టే సమస్యపై మళ్ళీ కాంగ్రెసు ప్రభుత్వం అవలంబించిన తరంగానే నడుచుకొనసాగిస్తున్నది. కేంద్ర మంత్రివర్గ సమావేశం, అనంతరం ముఖ్యమంత్రుల సమావేశం ఇలా సమావేశాలు, చర్చలు ప్రకటనలతో ప్రజలను తికమకపెడుతూనే వస్తున్నారు.

మంత్రులకు చింతకాయల రాజు అలాగే తీర్మానాలు, చర్చలు ఎన్ని జరిపినా అధిక లాభార్జనపరుల, గుత్త వాణిజ్యవర్గాల, దళ్లవ్యాపారుల ఆటకట్టిందనిడి జనతా ప్రభుత్వం ధరలను తగ్గించలేదు.

—"భరద్వాజ్"

బూర్గంపహాడ్ తాలూకా గ్రామంలో సాయుధ ముఠా దోపిడీలు

బూర్గంపహాడ్, జులై 19

ఖమ్మం జిల్లా బూర్గంపహాడ్ తాలూకా గ్రామంలో ఇటీవల పెచ్చరిల్లిపోయి జరుగుతున్న దోపిడీ దొంగతనాల పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సాయుధులైన వ్యక్తులు యీ దొంగతనాలు చేయడంతోపాటు ఇళ్లలో వున్న వారిని తీవ్రంగా కొట్టడం పట్ల ప్రజలు భయపడుతున్నారు.

ఇక్కడకు 40 కిలోమీటర్ల దూరంలో ఉప్పేడు గ్రామంలోని శ్రీ పరదా లక్ష్మీనారాయణరెడ్డి యింటిపై 20 మంది వ్యక్తులు దాడిచేసి యింటి యజమానిని తీవ్రంగాకొట్టి, తన వెనకభాగాన కత్తితో పొడిచారు. శ్రీ లక్ష్మీనారాయణరెడ్డి పెట్టిన కేకలతో వచ్చిన శ్రీ కోకల కృష్ణ, శ్రీ గాడి బ్రహ్మం అను వ్యక్తులను కత్తితో పొడిచారు. ఇంట్లోవున్న ఒక స్త్రీని కూడా కొట్టారు. దాదాపు 10 వేల రూపాయల విలువచేసే బంగారం, వెండి వస్తువులను, కొంత నగదును దోచుకు పోయారు.

ఈ ఘటనలో గాయపడిన వలుగురిని బూర్గంపహాడ్ ఆస్పత్రిలో చేర్పించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి తీవ్రంగావుండటంతో అమ్మం ఆస్పత్రికి తరలించారు.

ఈనెల 12 వ తేదీన బూర్గంపహాడ్‌కు అడుకిలోమీటర్లదూరంలోగల యీ గూడెం గ్రామంలో పోగాని వీరయ్య అనే వ్యక్తి ఇంటిపై దాడిచేసి రు. 2 వేల విలువైన బంగారు ఆభరణాలను ఎత్తుకుపోయారు. ఈ సందర్భంగా పోగాని వీరయ్యను దారా కొట్టి గాయపరిచారు. అయన్ను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

రాయగూడెంలోనే మరో నాలుగైదు ఇండ్లపై దాడిచేసి ఇండ్లలోని వారిని కొట్టడం జరిగింది.

పోలీసు అధికారులు వెంటనే రక్షణ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

[వి. వి.]

రాగి రద్దుపై దిగుమతి సుంకం తగ్గింపు

న్యూఢిల్లీ, జులై 19

రాగి రద్దుపై దిగుమతి సుంకాన్ని 120 శాతంనుండి 30శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం నేడుప్రకటించింది. ఈనిర్ణయంతో నేల 16 నుండి అమలులోకి వస్తుంది.

వాణిజ్య వర్గాల అభ్యర్థనలదృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి ఆకస్మికంగా తెలిపినట్లు,

దొంగతనం ఆరోపణపై హరిజనుల చిత్రహింస

నెల్లూరు జిల్లాలోనే జరిగిన మరో ఘటన

(విశాలాంధ్ర విలేకరి)

గూడూరు, జులై 19

దొంగతనం చేశారనే అనుమానంపై ముగ్గురు హరిజనులను పోలీసులు చిత్రహింసలు పెట్టిన ఘటన నెల్లూరు జిల్లాలోనే మరొకటి జరిగినట్లు నేడు యిక్కడ తెలియవచ్చింది.

గూడూరుతాలూకా జరుగుపల్లె గ్రామంలో శ్రీ దేవిరెడ్డి కోటారెడ్డి ఇంట్లో జులై 10న దొంగతనం జరిగింది. ఈ గ్రామానికి చెందిన కర్రపూడి కాకయ్య, కర్రపూడి బుజ్జయ్య, పోతుగుంట వీరాస్వామి అనే హరిజనులు ఈ దొంగతనం చేశారని అనుమానంతో వారిని యిండ్లనుండి కోట పోలీసులు తీసుకు వెళ్ళి చిత్రహింసలు పెట్టి తీవ్రంగా కొట్టారు. దీనికి పోలీసులు తృప్తి చెందక 12 వ తేదీ రాత్రి గూడూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వ్యాసులో గూడూరు తీసుకొనివచ్చి అక్కడకూడా తీవ్రంగా కొట్టి హింసించారు.

ఈ హరిజనులు ముగ్గురూ నిర్దోషులని తేలడంతో 15వ తేదీ రాత్రి ప్రమాదస్థితిలో శ్రీ కాకయ్యను, మిగిలిన ఇద్దరినికూడా ఇండ్లకు తరిమివేశారు.

ప్రమాదకర స్థితిలోవున్న శ్రీ కాకయ్యను 16 వ తేదీన కోట ఆసుపత్రికి చేర్పించారు.

కోట పోలీసులు నేరస్తులను పట్టుకొనుటకు బదులు అమాయకులయిన హరిజనులను పట్టుకుని హింసించటం రోజు రోజుకు మితిమీరిపోతున్నది. స్థానిక భూస్వాములు, గ్రామ పెత్తందార్లు సలహాల మేరకు యీ హింసాకాండ జరుగుతున్నదని ప్రజలు భావిస్తున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షునికి శ్రీ త్రిపాఠి నివేదిక

కర్నాటక వ్యవహారాలపై

న్యూఢిల్లీ, జులై 19

కర్ణాటక మంత్రివర్గ సంక్షోభం విషయమై కాంగ్రెసు అధ్యక్షులు శ్రీబ్రహ్మానంద రెడ్డికి శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న నివేదించారు.

కర్ణాటక కాంగ్రెసు ఐక్యతను కాపాడటానికై క్రితం వారంలో శ్రీ త్రిపాఠి బెంగుళూరు వెళ్ళారు.

పార్టీ జాతీయ నాయకత్వాన్ని విమర్శించినందుకు గాను తనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన 7 గురు సంస్థులను మంత్రివర్గం నుండి తొలగించాలని ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ కోరుతున్నారు.

లేఖలు

మార్క్సిస్టు మిత్రులు కాదగ్గవారా?

మహాశయా:

నక్సలైట్లపై ప్రభుత్వం జరిపిన హత్యాకాండలో కమ్యూనిస్టులకు భాగస్వామ్యం ఉన్నదంటూ ఇటీవల మార్క్సిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి "పలకరి" వ్రాతలు వ్రాస్తూంది. నక్సలైట్ల ప్రాణ రక్షణకు ఏమీ చేయకుండా వారిపై అనేక దుష్ప్రచారాలు చేసిన మార్క్సిస్టు పార్టీ నాయకులకు ఎప్పైనా, నీతి, నిజాయితీ ఉంటే తమ అపరాధాన్ని ఒప్పుకోవాలి అంతేకాని కమ్యూనిస్టుపార్టీపై అభాండాలు వేయడం తగదు.

కాకినాడలో ఒక నక్సలైట్ ప్రాణ రక్షణకు పట్టణ కమ్యూనిస్టు పార్టీ ఏ విధంగా తన సర్వస్వం వాడి నవి చేసిందో, నక్సలైట్ల రక్షణ తన విధ్యుక్తధర్మంగా ఎలాభావించిఆవిషయంలో తన పట్టుదలలో ఎంత త్యాగదీక్షతను పురికొల్పిందో తెలిపే ఉదంతాన్ని ఇందు మూలంగా తెలియజేస్తున్నాను. ఇది మా జిల్లాలో మార్క్సిస్టునాయకులుగాని, రాష్ట్రంలో మరే మార్క్సిస్టు నాయకుడుగాని కాదనగలరా? అని ప్రశ్నించుతున్నాను. ఆ సంఘటన వివరాలు యివి:

శ్రీ శ్యామసుందర్ కాకినాడలో ఒకప్రభుత్వోద్యోగి. ఆయనకు నక్సలైట్ ఉద్యమం తోను విప్లవకవులతోను సందంధం ఉన్నదనే అనుమానంతో వారిని పోలీసులు ఉన్నట్టుంటిఅరెస్టుచేసిఎక్కడికోతీసుకుపోయారు. వారి ఆచూకీ తెలియకపోవడంతో శ్యామసుందర్ భార్య,అప్పటికాకినాడపట్టణకమ్యూనిస్టు నాయకులైన కీ॥ శే॥ కామ్రేడ్ డాక్టర్ ఎమ్. కె. విశ్వనాథంగారి యింటికి వచ్చి తన భర్త పరిస్థితి ఎమ్మెందో తెలియక ఆందోళనగా ఉందని చెప్పారు. డాక్టర్ విశ్వనాథంగారు వెంటనే జిల్లాకలెక్టరుకు, జిల్లాపోలీసు సూపరింటెండెంటుకు, రాష్ట్ర హోమ్ మంత్రికి టెలిగ్రాములు యిచ్చి శ్యామసుందర్ సంగతి ఏమైందీ వెంటనే ఆచూకీ తీయాలనీ కోర్టులో హాజరుపరచాలనీ కోరారు. శ్రీ శ్యామసుందర్ భార్యకు, పిల్లలకు ఏదైనా ప్రమాదం సంభవించుతుందేమోనని వారికి తమ యింట్లో 15 రోజులు భోజన, వసతి ఏర్పాటుచేసి కాపాడారు. శ్రీ శ్యామసుందర్ అదృశ్యమైన యింట్లో నక్సలైటు సాహిత్యం ఉంటే అది కూడా మరొక చోటికి మార్చివేసి తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకున్నారు. నక్సలైట్ అభిప్రాయాలతో ఏకీభవించకపోయినప్పటికి ఈ విధంగా పట్టణ కమ్యూనిస్టు నాయకులు ఒక తోటి దేశ భక్తుని పట్ల విచారణ లేకుండా ఎక్కడికో తీసుకుపోయి కాల్చివేయకుండా సకాలంలో జోక్యం చేసుకొని తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు.

కాకినాడ పట్టణ కమ్యూనిస్టు నాయకులు ఈ విధంగా జోక్యం చేసుకొన్న ఫలితంగానే శ్రీ శ్యామసుందర్‌ను కోర్టులో హాజరుపర్చటం జరిగింది. శ్రీ శ్యామసుందర్‌కు జామీను యిచ్చినట్లయితే వారిని విడుదల చేయడానికి కోర్టు అధికారులు అంగీకరించినప్పుడు ఎవరుజామీను యివ్వడానికిముందుకు వస్తారు. అప్పు సమస్య ఎదురైంది. నక్సలైట్లకు జామీను యిస్తే, అటువంటి వారిని పోలీసులు అనేక బాధలు పెట్టి రోజులు. అక్రమమైన ఆరోపణలు చేసి వారిపై కూడా నక్సలైట్లని ముద్రవేసే రోజులు. అటువంటి గడ్డు పరిస్థితులలో సైతం కమ్యూనిస్టు పార్టీ వెనుదీయకుండా డాక్టర్ విశ్వనాథంగారి నాయకత్వాన కమ్యూనిస్టులే వారికి జామీను యివ్వటం జరిగింది. ఆ విధంగా యిచ్చిన వారిలో డాక్టర్ విశ్వనాథంగారు, నేనూ ఉన్నాము. విషయం చెప్పాలంటే స్థిరాస్తిరాండ్లు యివ్వవలసి ఉంటంచేత నక్సలైట్లతో సంబంధ కలిగి ఉన్నారన్న అనుమానంతో పోలీసులు అనేక దాడులాకు ఒడిగడుతున్నసందర్భంగా నేను ముందు జామీను ఉండటానికి సిద్ధంకాలేదు. అందుమీదట డాక్టర్ విశ్వనాథంగారు ఇది పార్టీనిర్ణయం అవిధంగా చేయకపోతే నీవైన దర్యాప్తుకోవలసి ఉంటుందని నన్ను హెచ్చరించారు. అప్పుడు నేను జామీను యివ్వడానికి తయారయ్యాను.

ఇదంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే ఆనాడు నక్సలైట్ పోరాటం తప్పుదోవలో పడినప్పటికీ ఒక ఆశయంకోసం అహుతి అయిపోడానికి సంసిద్ధమైన త్యాగశీలుడు. తోటి రాజకీయ వాదులు. తోటి దేశభక్తులు అన్న సౌహార్దభావం ఉండటం వలనే కమ్యూనిస్టు పార్టీ నాయకులు పై నుండి క్రిందివరకు ఆ విధంగా ముందుకు వచ్చి అనేక అవాంతరాలు ఎదుర్కొని వారి ప్రాణాలను కాపాడగలికి కార్యకర్తలు పాటుపడ్డారు. శ్రీ శ్యామసుందర్‌గారి విషయంలో వారిని రక్షించుటకు కమ్యూనిస్టుపార్టీ చేసిన కృషి ఒక పెద్ద ఉదాహరణ.

ఈ రోజున పోరహక్కుల సంఘం అంటూ అయిదారు రోజులు గడుస్తున్నా వారు ఆ రోజులలో కూడా ఉన్నారు. కాని నక్సలైట్లను తీసుకుపోయి కాల్చి పారేస్తున్న సమయంలో వారు ఎట్టి ప్రయత్నం చేయలేదు. కాని యీరోజున నక్సలైట్లమీద అలిమానం ఉన్నట్లు పూకడంపుడు అవ్యాపారాలు చెబుతున్నారు,ప్రాతలదారా స్తున్నారు.

శ్రీ శ్యామసుందర్‌గారి ప్రాణాలు ఆ రోజున రక్షింపబడినప్పటికీ వారు నక్సలైట్లనేసాకుతో గవర్నరు వారిని ఉద్యోగం నుండి డిస్మిస్ చేశారు. వారిపై చేయబడిన ఆరోపణలు ఏమీ కోర్టులో రుజువుకాలేదు. గనుక ఇప్పుడైనా వారికి ప్రభుత్వం తిరిగి ఉద్యోగం యివ్వడం న్యాయం. అందుకు రాజకీయ విభేదాలతో నిమిత్తంలేకుండా అందరూ ప్రభుత్వంపై వత్తిడితెవడం నేటి కర్తవ్యం.

ఇట్లు,
కొప్పర్తి వీరభద్రరావు
కాకినాడ పట్టణకమ్యూనిస్టుకమిటీసభ్యులు.

శ్రీ సుందరయ్య దుష్ప్రచారం

మహాశయా:

మార్క్సిస్టుపార్టీ నాయకులు నక్సలవల్లి సుందరయ్య "వర్గశత్రు నిర్మూలన సిద్ధాంతాన్ని అత్యధిక నక్సలైట్లు పిడివిపెట్టాలని భావిస్తున్నారనే" పత్రికా ప్రకటన చేశారు.

అందులో సి. పి. ఐ. వాడు, దేవులవల్లి వెంకటేశ్వరరావు (డి. వి.)గారి పార్టీవాడు తమ పార్టీమీద దుష్ప్రచారం చేస్తున్నారని వివరాలు తెలపకుండా అన్నారు.

వర్గశత్రు నిర్మూలన సిద్ధాంతం తప్పనీ, విప్లవకారులలో అది తన ఎత్తిన నాటినుండి విప్లవ కమ్యూనిస్టుపార్టీ (శ్రీ డి. వి. దానికి నాయకుడు) అండిస్తూనేవుంది. అన్ని రకాల అతివాద దోరణులకు, వ్యక్తిగత హింసావాదానికి వ్యతిరేకంగా పోరాడుతోంది. ఆ సంగతి సుందరయ్యగారికి తెలియదనుకోవడానికి వీలులేదు. కానీ మార్క్సిస్టుపార్టీ నుండి విడిపోయిననాటినుండి తనాటివరకు "భూస్వాములను చంపితే విప్లవంవస్తుందని చెప్పాడు" అని సుందరయ్యగారు, యితర మార్క్సిస్టుపార్టీ నాయకులు విప్లవకారులను విమర్శిస్తున్నారు, అసత్యాలు పలుకుతున్నారు. అయినా చారుమజుందారు వర్గశత్రు నిర్మూలన సిద్ధాంతంతో ఏకంచేసి విప్లవ కమ్యూనిస్టులపై సుందరయ్యగారు దుష్ప్రచారం చేశారు.

సుందరయ్యగారు తెలంగాణా విప్లవ పోరాటంపై రాసిన గ్రంథంలో, పోరాటాన్ని నాడు శ్రీ మాకినేని బసవపున్నయ్య చంద్రరాజేశ్వరరావు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు. అత్యవసరంగా సుదీర్ఘ చర్చలు జరిపి విరమించాలని నిర్ణయించుకొన్నామని రాసుకున్నారు. అప్పుడు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి లేరని అయినే రాసి వేలాకోటి "పరమాణ వర్జించి డి. వి. కూడా సంతకం పెట్టి, ఇప్పుడు పోరాట విరమణ తప్పని ప్రచారం చేస్తున్నాడు" అని రాసి ఉన్నారు. ఇది రాజకీయదుష్ప్రచారం కాదా? సుందరయ్యగారి లాంటి రాజకీయ వృద్ధుడికి తగునా? తమ ప్రత్యర్థుల రాజకీయాలను కాస్త్రీయంగా విమర్శిస్తే అందరూ హర్షిస్తారు గదా?

ఇట్లు,
రాజారావు
తల్లవల్లి.

25 ఏళ్ల క్రితం-నేడు

విశాలాంధ్ర

ఆదివారం 20 జులై 1952

"ప్రెసిడెంటిన్ డిటెన్షన్ చట్టాన్ని పొడిగించే బిల్లు ప్రతిపాదనపై నేడు ఎలా ప్రతి విధుల నిధలో హోమ్‌మంత్రి డాక్టర్ కట్జూ తిరిగి తన ప్రసంగాన్ని కొనసాగించినప్పుడు మంత్రికి సభ్యులకు మధ్య తీవ్రమైన వాగ్వివాదం జరిగింది.

డాక్టర్ కట్జూ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ: కమ్యూనిస్టుపార్టీ ఎల్లప్పుడూ ఒక విధానాన్ని మాత్రం తప్పక అనుసరిస్తూ వచ్చింది. "దేశంలో అశాంతిని సృష్టించడమే" ఆ విధానమని అన్నారు. (లేదు లేదు అని పలువురి కేకలు)

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ మాటాడుతూ ...నెహ్రూగారి మరే కాంగ్రెసు సభ్యుడుగాని ఈ సమస్యపై (ప్రెసిడెంటిన్ డిటెన్షన్ చట్టం పొడిగింపు) రాజకీయాలు యిచ్చి తమ తమ నియోజకవర్గాలలో తిరిగి ఎన్నికల విలువ వరసిందిగా సవాలుచేశారు...అశాంతికి కోపానికి మధ్య అడ్డగట

భూ సమస్యను పరిష్కరించనిచో ఆగస్టు 15 నుండి ప్రత్యక్షపోరాటం

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రకటన

విజయవాడ జూలై 19

భూమిలేని పేదలకు భూపంపిణీ పరిష్కరించనిచో వచ్చేనెల 15 వ తేదీ తరువాత నుండి సామూహిక సత్యాగ్రహం ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకుంటామని కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రకటించింది.

కార్యవర్గసమావేశం యిటీవల శ్రీ వర్రవేనేని కిషోర్ అధ్యక్షతన జరిగి ఈ క్రింది తీర్మానం ఆమోదించింది.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘం అధ్వర్యాన భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంపిణీ కొరకు, భూసంస్కరణల చట్టం అమలుకు, సాగులో వున్నకౌలు ప్రభుత్వ పోరంబోకు భూములు, పారెస్టు బంజర్ల ఆక్రమణను తదితర సమస్యల సాధనకు అనేక పోరాటాలు సాగించడ్డాయి

పై ఆందోళన ఉద్యమాల తర్వాత ప్రభుత్వం రెవిన్యూ బంజర్లకు పట్టాలు యిచ్చుటకు, భూస్వాముల ఆక్రమణలోని బంజర్లు విడిగొట్టి భూమిలేని పేదలకు పంపిణీ చేయుట, 1903 పూర్వం పేదల సాగులో వున్న పారెస్టు బంజర్లకు పట్టాలు యిచ్చుట, నివేశన స్థలాలకు పట్టాలు ఇచ్చుటకు ఆమోదించి జీవోలు రూపొందించడం జరిగింది ఈ ప్రభుత్వ ఉత్తర్వులు పేద ప్రజల పోరాటాలకు విజయం ఈ పోరాటాలలో పాల్గొన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు అభినందనీయులు

ప్రభుత్వం తన్నులు ఆమోదించినప్పటికి వాటి అమలుకు తాలూకా అధికారుల చిత్తశుద్ధితో అమలు జరపనందున, న్యాయమైన ప్రజల సమస్యలు పరిష్కరించని బడిత భూస్వాముల కోర్టు లిటిగేషనులకు గురి అగుచున్నారు.

భూసంస్కరణల చట్టం అమలుకు ప్రభుత్వం ఏమి శ్రద్ధ వహించడంలేదు. ఉదా॥ కల్లుగల్లు ఘటికాస్థానానికి చెందిన 2700 ఎకరాలు పంపిణీకి తన్యు తీసుకోకపోవడం, ముక్త్యాల జమీందారుకి అదినంగా వున్న 1500 ఎకరాలు డిక్లరేషనలో చూపక పోయిన చర్య తీసుకోకపోవడం జరుగుచున్నది

అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ రెవిన్యూ బంజర్లు సాగుచేస్తూ కిస్తులు వగైరాలు చెల్లించుచున్న పేదరైతులకు పట్టాలు యివ్వకుండాను, వారి వ్యవసాయాభివృద్ధికి పరపతి పొందుటకు వీలు లేకుండా చేస్తున్నారు బంజరు భూమిలో మామిడి తోటలు పెంచుచున్న రైతులకు పట్టాలు యివ్వక పోవడం వేలాదివ్యవసాయ కార్మికులనివేశనస్థలాల దరఖాస్తులు పంజూరు చేయకపోవడం భూములు స్వాధీనం చేసుకున్న [illegible] దరఖాస్తులకు వివేకన స్థలాలు విడగొట్టకుండా జాప్యం చేయడం అభ్యంతరం లేని పోరంబోకు స్థలాలలో యిండు నిర్మించుకున్నవారికి పట్టాలు యివ్వక పోవడం. భూస్వాముల ఆక్రమణలోని బంజర్లను విడగొట్టి పేదలకు పంచుటకు చర్యలు తీసుకోవడంలేదు 1963 పూర్వం పేదలు ఆక్రమించి సాగుచేస్తున్న పారెస్టుబంజర్లకు పట్టాలు యివ్వకపోగా సాగుదార్లను వెళ్ళగొట్టుటకు ఫారెస్టు డిపార్టుమెంటు వారు రైతులపై కేసులు పెట్టడం జరుగుచున్నది.

నూజివీడు తిరువూరు, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట తాలూకాలలో సుమారు 25 వేల ఎకరాలు 1963 సంవత్సరముకు పూర్వం ఆక్రమించి సాగు చేసుకొనుచున్నారు.

సాగుకు లాయకిగా వున్న వేలాది ఎకరాలు పెట్టు, చేమలు లేని నామకా పారెస్టు భూముల పంపిణీకి అడ్డగించడం జరుగుచున్నది ఈ రకమయిన పారెస్టు భూములను పంపిణీ చేయవలసి యివ్వాలి.

గత సంవత్సరాలలో పట్టాలు యిచ్చిన సాగుదార్ల నుండి ఎకరాకు రు 300/-లు యివ్వాలనెడు తమను పురిస్కరించుకుని కిస్తీ బాకీల వసూళ్ళకు పూనుకొనుటం ఈ పట్టా భూముల హక్కుపై సహకార సంఘాలు అప్పులు లిస్తూ నిరాకరించడం మొదలయిన సమస్యలు ప్రజలను వేధించుచున్నాయి

తిరువూరు తాలూకా చిన్నంపేట నందిగామ తాలూకా చెన్నారావుపాలెం, దివి తాలూకా కృష్ణలంక భూములు తదితర వ్యవసాయ సహకార సంఘాల ఆధీనంలోని భూములను అయా సహకార సంఘాల సభ్యులకు వ్యక్తిగత పట్టాలు యిచ్చుటకు, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల చట్టం అమలుకు తర్యలు తీసుకోవలసిందిగా కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరుతోంది

ఈ సమస్యపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని పరిష్కరించనది యెడల 1977 ఆగస్టు 15 తర్వాత సామూహిక సత్యాగ్రహాలు, ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవడం మినహా, వేరు మార్గం లేదు ప్రభుత్వ తక్షణ చర్యలకు పూనుకొని తీవ్ర పరిస్థితులు ఎరుకలేకుండా చూడగలదని కృష్ణా జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గం విజ్ఞప్తి చేస్తోంది.

పై సమస్యల సాధనకు కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి జరుపనున్న పేద ప్రజల పోరాట కార్యక్రమాన్ని, అన్ని ప్రజా సంఘ సభ్యులు వ్యక్తులు, సంస్థలు బలపర్చవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

పై పోరాటాన్ని జయప్రదం చేయుటకు వ్యవసాయ కార్మికులు రైతులు సంసిద్ధం కావలసిందిగాను, పోరాట నిధి సమకూర్చ వలసిందిగా కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేస్తుంది

సంక్షోభ నివారణకై చేనేత కార్మికుల ఆందోళన

విజయవాడ జూలై 19

నూలు, రంగులు, రసాయనాల ధరల పెరుగుదల వల్ల విపరీతంగా బట్టల నిల్వవల్ల చేనేత పరిశ్రమలో ఉత్పన్నమైన సంక్షోభాన్ని పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులు 15 వ తేదీ నుండి నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షల ఉద్యమం ఉధృతంగా కొనసాగుతున్నది.

మంగళగిరిలో

తగ్గించిన చేనేత మజూరీలు పెంచాలని, చేనేత పరిశ్రమలో ఎర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించాలని నూలు, రంగులు రసాయనాల ధరలు 1975 నవంబరు నాటి స్థాయికి తగ్గించాలని కోరుతూ మంగళగిరిలో దళిత కార్యవరణకమిటీ అధ్వర్యాన జరుగుతున్న నిరాహారదీక్షలు 4 వ రోజుకు చేరుకున్నాయి.

అయిలా వెంకటేశ్వర్లు, మద్దాల బిర్లింగ్స్ వర్కర్స్, కొలా వెంకయ్య, మద్దాల బిర్లింగ్ వర్కర్స్, అందె కోటేశ్వరరావు, మద్దాల బిర్లింగ్ వర్కర్స్ మొత్తం 57 మంది ఈ నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

అంతకు ముందు ఈ నిరాహారదీక్షకు ఆరో బాటు పాత మంగళగిరి హుసేన్ బట్ట వద్ద నుండి 200 మంది చేనేత కార్మికులు ప్రదర్శన జరిపారు.

సైజింగ్ వర్కర్స్ రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు

తాడిపత్రిలో

తాడిపత్రిలో చేనేత కార్మికుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి 17 వ తేదీన 16 మంది దళం, 18 వ తేదీన 19 మంది సహితం దళం నిరాహార దీక్షలో పాల్గొన్నాయి

అంతకుముందు ప్రదర్శన జరిగింది.

సిరిసిల్లలో

సిరిసిల్లలో చేనేత కార్మికుల రిలే నిరాహార దీక్షకు లాల్‌బావుటా చేనేత కార్మికుల యూనియన్ కార్యదర్శి శ్రీ చిలుక బాలాజీ, సహాయ కార్యదర్శి శ్రీ టి కనకయ్య మరియు శ్రీ తదితరులు నాయకత్వం వహించారు.

అంతకుముందు నూలు, రంగుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన జరిపారు

తనిగిరిలో

ప్రకాశం జిల్లా కనిగిరిలో 18 వ తేదీన చేనేత కార్మికులు మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు జరిపారు ఈ నిరాహారదీక్షలు కొత్తపట్టి, దుల్లిగిరగుకు చెందిన చేనేత కార్మికులు పాల్గొన్నారు

మచిలీపట్నంలో

మచిలీపట్నం చేనేత కార్మికుల రిలే నిరాహారదీక్షలు 18 వ తేదీన 4 వ రోజుకు చేరుకున్నాయి. జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు ఈ నిరాహార దీక్షలకు ప్రారంభోత్సవం చేశారు. నిరాహారదీక్షలో 28 మంది పాల్గొన్నారు.

సూర్యంతం జిల్లా చేనేత కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి వెంకటశివయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది

సభలో జిల్లా యస్. జి వోల మాజీ కార్యదర్శి శ్రీ వి. శేషగిరిరావు స్థానిక ప్రెస్ యూనియన్ నాయకుడు శ్రీ వి. వి. యస్. సోమయాజులు మాన్ బహదూర్ ఆర్వత్రి వర్కర్స్ యూనియన్‌కు చెందిన ఇ నాంచారయ్య, కుందేటి సుబ్బారావుతో బాటు శ్రీ గోపాల నిరీక్షణరావు తదితరులు చేనేత కార్మికుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

చల్లపల్లిలో

చల్లపల్లిలో 18 వ తేదీన శ్రీ తుమ్మల వర్ల విరాటపయ్య నాయకత్వాన 12 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ నిరాహారదీక్షకు చల్లపల్లి పార్టీ యూనియన్ కార్యదర్శి శ్రీ భీమశంకరరావు ప్రారంభోత్సవం చేశారు.

ఇందూరులో

గూడూరు తాలూకా ఇందూరులో 19 వ తేదీన జరిగిన 5 వ రోజు నిరాహారదీక్షలో పి. సుబ్బరామయ్య, పి. శ్రీనివాసులు, పి. విశ్వయ్య నాయకత్వాన 33 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు. ఈ నిరాహార దీక్షకు శ్రీ పి.పి. మన్యయ్య ప్రారంభోత్సవం చేశారు

ప్రొద్దుటూరులో

కడపజిల్లా ప్రొద్దుటూరులో 2 వ రోజు నిరాహారదీక్షలో శ్రీ కాటంపల్లన్న మరో 11 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

అంతకుముందు జిల్లా తాలూకా కార్యాచరణ కమిటి కన్వీనర్లు శ్రీయుతులు చౌడం బాలయ్య, వల్లా శేషయ్య నాయకత్వాన దాదాపు 200 మంది వట్టణ ప్రదాన వీధుల గుండా ప్రదర్శన జరిపి తాలూకా ఆఫీసు వద్ద ఏర్పాటుచేసిన నిరాహారదీక్ష శిబిరానికి చేరుకున్నారు

మూడవ దినం శ్రీరామనగర్ శ్రీ రామస్వామి దేవాలయంవద్ద నుండి శ్రీ పుత్తూరు పవ్వయ్య, శ్రీ పుష్పుడిశెట్టి వీరన్న మరి నలుగురు మంది నిరాహారదీక్ష దళం, 250 మంది ప్రజలు జిల్లా తాలూకా కార్యాచరణ కమిటి కన్వీనర్లు నాయకత్వాన వదర్శనగా తాలూకా ఆఫీసువద్ద శిబిరంచేరి దీక్షను ప్రారంభించింది.

వట్టణ వ్యర్థకార్మిక సంఘం నాయకులు శిబిరం సందర్శించి వారి పోరాటానికి సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి చేనేత మంత్రికి, కేంద్రమంత్రి శ్రీ మోహన్ ధారియాకు టెలిగ్రాములద్వారా చేనేత కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ బి. సుబ్బారెడ్డి (అడ్వొకేట్) శిబిరం సందర్శించి వారి కోర్కెలకు మద్దతు తెలిపారు.

హోల్ సేల్ క్లాత్ మర్చంట్సు అసోసియేషన్ హోల్ సేల్ క్లాత్ మర్చంట్సు ఎంప్లాయీస్ యూనియన్ వారు, చేనేత పాక్షికాసు జరుపుకున్న ఆందోళనకు సంఘీభావం తెలుపుతూ వారి కోర్కెలను వెంటనే పరిష్కరించవలసినదిగా రాష్ట్ర ముఖ్యమంత్రికి, చేనేతమంత్రికి, జిల్లా కలెక్టరుగారి ద్వారా విజ్ఞప్తి చేశారు. యీ నెల 25 వ తేదీ వరకు రిలే నిరాహారదీక్షలను జరుపుటకు చురుకుగా సన్నాహాలు జరుగుచున్నవి.

జమ్మలమడుగులో

జమ్మలమడుగులో 2 వ రోజున దొమ్మర నంద్యాల గ్రామ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యాన 18 మంది దళం నిరాహారదీక్షను తాలూకా ఆఫీసు ఎదుట ప్రారంభించారు.

3 వ రోజు వేమూరి గ్రామ చేనేత కార్మిక సంఘ ఆధ్వర్యాన 16 మంది దళం నిరాహారదీక్షను ప్రారంభించింది.

అలమూరులో

అలమూరులో 19 వ తేదీన జరిగిన 5 వ రోజు నిరాహారదీక్షలో దుల వంధిపూడి చింతలూరుకు చెందిన 26 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు శ్రీ ఇనుమర్తి సూర్యారావు, శ్రీ గుడిమెల్ల మల్లయ్య నాయకత్వం వహించారు

పిఠాపురంలో

పిఠాపురం తాలూకా చేనేత కార్మిక సమన్వయ ఆధ్వర్యాన 15 వ తేదీన తాలూకా ఆఫీసు ఎదుట చేనేత కార్మికులచే రిలే నిరాహారదీక్షలు ప్రారంభమైనాయి.

15 వ తేదీన 15 మంది; 16 వ తేదీన 18 మంది, 17 వ తేదీన శ్రీ వడిగే ముత్యం నాయకత్వాన కొత్తపల్లి చేనేత కార్మికులు 23 మంది నిరాహారదీక్ష జరిపారు.

తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు రావు వెంకట జగ్గారావు, సూర్యారావులు నిరాహారదీక్షితులను సంఘీభావ సందర్శన చేశారు.

తొగ్రూరులో

తొగ్రూరు ఇసాండ్ ప్రక్కన గల మార్కెట్ యార్డులో ఈనెల 15 న చేనేత కార్మికులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. మొదటి 24 గంటలు తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు డాక్టర్ టి ప్రసాదరావు, తొగ్రూరు చేనేత కార్మిక నాయకులు శ్రీ చందా సోమయ్య, సమ్యులు శ్రీ మోతె బుచ్చివీరయ్యలు నిరాహారదీక్ష నిర్వహించారు

రెండవదినం శ్రీ గంగాధర్, మరో ఇద్దరు నిర్వహించారు 16 వ తేదీ సాయంత్రం మానుకొండ తాలూకా ఆర్. డి. ఓ నిరాహారదీక్షితులను పరామర్శించి వారి కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియచేస్తామని హామీ యిచ్చి నిరాహార దీక్షలను విరమింపజేశారు.

స్థానిక వర్తకసంఘం, ట్రేడ్ యూనియన్ నాయకులు, బ్యాంక్ ఎంప్లాయీస్. గుమాస్తాల సంఘం నాయకులు హోటల్ యజమానులు తదితరులు నిరాహారప్రతులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

పెద్దాపురంలో

పెద్దాపురంలో అభివృద్ధి చేనేత కార్మికుల రిలే నిరాహారదీక్షలు ఈనెల 15 వ తేదీ నుండి వరకోజు తాలూకా ఆఫీసు ఎదుట జరుగుచున్నాయి.

17 వ తేదీ నిరాహారదీక్షలో 11 మంది, 18 వ తేదీన 10 మంది పాల్గొన్నారు.

నెల్లూరులో

నెల్లూరులో ఈనెల 18 వ తేదీన 4 వ రోజు నిరాహారదీక్షలో ఎల్లిపాడు, నారాయణ రెడ్డిపాలెంలకు చెందిన చేనేత కార్మికులు పాల్గొన్నారు. వీటికి శ్రీయుతులు పి. వేదాచలం, నాపా వెంకట రమణయ్యలు నాయకత్వం వహించారు.

కోవూరులో

కోవూరులో 18 వ తేదీన 4 వ రోజు నిరాహారదీక్షలో 10 మంది చేనేత కార్మికులు పాల్గొంటారు.

శ్రీ పుత్రల అభినందనలు

హైదరాబాదు, జూలై 18

చేనేత కార్మికులు సాగిస్తున్న నిరాహార దీక్ష ఉద్యమం ఐక్యతా పోరాట క్రమంలో ఉన్నత మవుతున్నదని, ఆదరణలో యీ ఐక్యతను వ్యక్తీకరించిన వివిధ చేనేత సంఘాల నాయకులను, కార్యకర్తలను, తొడ్పాటిస్తున్న ప్రజలను అఖిల భారత చేనేత కార్మిక నాయకులు, ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పుత్రల సత్యనారాయణ ఒక ప్రకటనలో అభినందించారు.

రాజకీయ చేతాభిప్రాయాలు, వీరికలు అడ్డురాని విలువైన, ఆహ్వానించ దగిన అంశం యీ ఉద్యమంలో వెల్లడైందని, చేనేత ప్రజాసామాన్యం అధికాధికంగా పాల్గొంటున్నారని, వారు పోరాటావశ్యకత గురించి క్రమంగా మేల్కొంటున్నందుకిది దర్శనమని ఆయన పేర్కొన్నారు,

ప్రకటనలో యింకా యిలాపుంది:

ఈ ప్రజాసంఘంలో యిదివరకు రాజకీయ భేదాభిప్రాయాలు చొప్పించి, సంఘాన్ని చీలి దీశారు. ఆరంభంలో ఒకేఒక బలమైన సంఘంగా వుండేది తర్వాత రెండు మూడు విడివిడిసంఘాలై పోయాయి. అయినప్పటికీ యీ నిరాహారోద్యమంలో గ్రామాలలో ఆ చీలికల అడ్డురాలేదు. ఇది ఆహ్వానించ దగిన కొత్త దశ ఇట్టి ఐక్యతను పోరాట క్రమంలో ఆదరణలో వ్యక్తపరిచిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అభినందనీయులు.

చేనేత కాంగ్రెస్ వారేమంటారు?

రెండు మాసాలక్రితం తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ మువ్వన రామారావు ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. ఆ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు పలుకుబడిలో వున్న వివిధ సంఘాలు, మాష్టర్ వీవర్లు ఆయనకు సన్మానం చేసిన సభలో "చీలివున్న వివిధ చేనేత సంఘాలమధ్య అంగీకృత కనీస కార్యక్రమం ప్రాతిపదికగా ఐక్యతను సాధించటానికి తొడ్పడమని శ్రీ రామారావును పలువురు సూచించారు. శ్రీ రామారావు సమాధానంలో యీ ఐక్యత సాధనకే ప్రాధాన్యతనిచ్చి శక్తివంతన లేకుండా కృషి చేయటమే తన ధ్యేయమని ప్రకటించారు.

రెండువారాలక్రితం శ్రీ రామారావుగారితో మళ్ళీ మాట్లాడాను. 15 నుండి ప్రారంభం కానున్న ఉద్యమంలో అందరం ఐక్యంగా పాల్గొందా మన్నాను.

దానికి ఆయన సమాధాన సారాంశం ఏమంటే "చేనేత ప్రజలను చీల్చిన వారిని బలహీనపర్చటం ఎంతమాత్రంతగదు. నేను మొన్ననే చేనేతకాంగ్రెసుకు అధ్యక్షుణ్ణయ్యాను, కమిటీ తీర్మానం లేకుండా మాలో ఎటుక్కడో విడివిడిగా నిర్ణయాలు చేసుకొని ప్రకటించటం భావ్యంకాదు. కనుక త్వరలో మా కమిటీవి సమావేశపర్చమని తెలియజేస్తాను. ఆ సమావేశానంతరం ప్రకటన చేస్తాం" అన్నాడు.

ఉద్యమానికి అనుకూలంగా ప్రకటన వస్తుందని యింకనూ ఆశతోనే వుందాం

లారీ ప్రమాదంలో 5 గురికి గాయాలు

అనిపాబాద్, జూలై 18

ఇక్కడకు 5 కిలోమీటర్ల సమీపంలో నిన్న సాయంత్రం జరిగిన లారీప్రమాదంలో లారీ డ్రైవరతో సహా 5 గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.

బలార్‌షా నుండి బెల్లంపల్లికి కలపను తీసుకువెళుతున్న ఎ. పి. హెచ్. 2150 నంబరు గల లారీకి ఈ ప్రమాదం సంభవించింది. గాయపడినవారిని ఇక్కడిఆస్పత్రిలో చేర్చారు.

రోడ్డుకు అడ్డం వచ్చిన ఒక గేదెకు ప్రమాదం జరుగకుండా నివారించేందుకు లారీని రోడ్డుప్రక్కకు మళ్ళించగా భారీ వర్షాలు కురుస్తున్నందున చక్రాలుజారడంతో ఈ ప్రమాదం జరిగిందని లారీ డ్రైవర్ తెలిపాడు.

ఈ ప్రమాదం వల్ల రవాణా దాదాపు 16 గంటలపాటు స్తంభించిపోయింది. అనిపాబాద్ ఐస్ డిపోనుండి ఆర్. టి. సి. బస్సులను రద్దుచేశారు. నెదురయిం 10 గంటల ప్రాంతంలో వాహనాల రాకపోకలకు ఆర్. టి. సి అధికారులు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు.

ప్రమాదం జరిగిన లారీ ఇప్పటికీ రోడ్డుపైనే పడివుంది. పక్కాలంలో వాహనాల రాకపోకలకు తగిన ఏర్పాట్లు చేసి ప్రజల ఇబ్బందులను నివారించేందుకు చర్యలు తీసుకోవలసిందని అధికారులకు అదేశాలివ్వవలసిందిగా అదిలాబాద్ జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ నర్సయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

డెహ్రాడూన్, జూలై 19

రాజస్థాన్ అసెంబ్లీ స్పీకరిగా దుంగార్‌పూర్ మాజీరాజు అసలా పార్టీ అభ్యర్థి శ్రీ లక్ష్మణ్‌సింగ్ నిన్న ఐకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మార్కెట్ ధరలు

విజయవాడ జూలై 19

విజయవాడ అసెంబ్లీ మార్కెటింగ్ డైరెక్టరీ నేడు అందజేసిన 18—7—77 నాటి లోకు ధరలు క్వింటాల్‌కు సంబంధించినవి. సమ్మలు మినహా

ధాన్యం

	మసూరి	అన్నపట్టు
విజయవాడ	120 00	88 00

బియ్యం

విజయవాడ	190.00	160 00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	265 00	287 00
రాజమండ్రి	250.00	300 00
గుంటూరు	—	—

	పెసలు	శనగలు
విజయవాడ	224 00	180.00
రాజమండ్రి	250 00	—
గుంటూరు	—	—

వేరుశనగ

	పప్పు	నూనె
విజయవాడ	—	1005 00
నంద్యాల	400 001	970.00

బెల్లం

	1 వ రకం	2 వ రకం
అనకాపల్లి	200 00	155 00
తాడేపల్లిగూడెం	180 00	165.00

ధనియాలు

విజయవాడ	650.00

మిర్చి

	1 వ రకం	2 వ రకం
గుంటూరు	775 00	650 00

చింతపండు

	1 వ రకం	2 వ రకం
విజయవాడ	420 00	320.00

కొబ్బరికాయలు

	1000 కొత్తవి	పాతవి
విజయవాడ	800 00	900 00
పాలకొల్లు	650 00	750.00

బంగారం—వెండి

	వెండి	బంగారం
విజయవాడ	1190 00	592.00

PARAMESWARI FILMS
PRIVATE LIMITED
23-6-1. Kommuvari Street.
Satyanarayanapuram
VIJAYAWADA-11

NOTICE

(Pursuant to Sec. 485 of the Companies Act 1956.

At a General meeting of the members of the above named Company convened and held at Vijayawada on the 16 th day of July 1977, it has been resolved to wound up the company by way of members Voluntary Liquidation and for that purpose Sri T. Sitarama Sarma, Advocate, Gandhinagar, Vijayawada is appointed as Liquidator.

Chairman
Parameswari Films
Private Limited
16-7-1977, Vijayawada.

రు. 1000లు విలువైన బహుమతులు గెలవండి-ఎంట్రీఫీలేదు

నహాయం కొరకు 58 గల నమూనా			
7	22	19	10
17	12	13	16
14	15	18	11
20	9	8	21

మొదటి బహుమతి: 1 పెలివిజన్ సెట్, 2వబహుమతి: 1 పేపుటికార్డర్ లేక రేడియోగ్రాం. 3వ కన్సోలేషన్ బహుమతి 200 లేకఎక్కువ రు 270/-చేసే 4స్కాండ్ సూపర్‌మోడల్ ట్రాన్సిస్టర్ వగం ధరకే. ప్రమోటర్ల నిర్ణయమే చివరిది. ఇతర సౌల్యూషన్స్‌తో టాలీ కాని దానికి ప్రత్యేక మొదటి బహుమతి. ఒకే విధంగా వున్న వాటికి కన్సోలేషన్ బహుమతి. 16 భాగీదులు తయారుచేసి 8 [ఎనిమిది] మంది 23 [ఇరువదిమూడు] వరకు అంకెలు ఒకటే ఒకసారి మాత్రమే ఉపయోగించి ఎటు కూడినా మొత్తం 62 [అరువది రెండు] వచ్చునట్లు పూర్తిచేయాలి పలితాలతరువాత పోస్టేజి, ప్యాకింగ్ ఛార్జీలు చెల్లించుటకు తెలియజేయబడుతుంది. బహుమతులు లెటరులో తెలిపిన విధంగా పంపబడును. ఒకకుటుంబంనుండి ఒకఎంట్రీమాత్రమే అంగీకరించబడును. లావాదేవీలు ఢిల్లీలో. మొదటిచేరిన ఎంట్రీకి రు. 101 నగదు ప్రత్యేక బహుమతి. ముగింపు తేదీ: 2-8-77.

AJANTA TRADERS (VA.2) Geeta Colony Delhi.110031.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ

1977-78 సంవత్సరానికి ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు

1. 1977.78 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు యివ్వడానికిగాను ప్రీ మెట్రిక్ మరియు పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుతున్న జాబితాలో పేర్కొనబడిన వెనుకబడిన తరగతులకు చెందిన మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి స్కాలర్‌షిప్ దరఖాస్తు ఫారాలను ఆ యా విద్యాసంస్థల నుండి లేక జిల్లా సాంఘిక సంక్షేమ అధికారుల నుండి ఉచితంగా పొందవచ్చు. విద్యార్థులకు పంపిణీచేసే నిమిత్తం దరఖాస్తు ఫారాలు వారికి పంపిణీ చేయబడ్డాయి. వాటిని పూర్తిచేసి తమకు చెందిన ఆ యా విద్యాసంస్థల అధికారుల ద్వారా ఆ యా జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి [జి. యస్.] కి పంపవచ్చు.

2. జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 1977.78 సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు యివ్వడానికిగాను స్కాలర్‌షిప్ దరఖాస్తులు స్వీకరించడానికి అఖరుతేదీ 31—8—1977

3. రాష్ట్రం వెలుపల చదువుతున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు:

రాష్ట్రం వెలుపలవున్న సంస్థలలో పోస్టు మెట్రిక్ కోర్సులలో అధ్యయనం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందినటువంటి జాబితాలో పేర్కొనబడిన వెనుకబడిన తరగతులకు, మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు కూడా యితర షరతులకు లోబడి ఈ స్కాలర్‌షిప్పులకు అర్హులు వారు డైరెక్టరేట్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు నుండి స్కాలర్‌షిప్ దరఖాస్తు ఫారాలు పొంది వాటిని పూర్తిచేసి 31-8-1977 లోగా ఆ యా సంస్థల అధికారులద్వారా డైరెక్టర్ ఆఫ్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్‌ఫేర్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు [డి. యస్.] కు పంపాలి.

4. అర్హత:

(I) జాబితాలో పేర్కొనబడిన వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు తమ తలిదండ్రుల లేక సంరక్షకుల వార్షిక ఆదాయం రు. 6 వేలు మించకుండా వున్నట్లయితే అట్టివారు ప్రీ మరియు పోస్టు మెట్రిక్ కోర్సులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు యివ్వడానికి సంబంధించిన నిబంధనలు అర్హులు.

(II) ఆర్థికంగా వెనుకబడిన తరగతులకుచెందిన విద్యార్థులు తమ తలిదండ్రుల లేక సంరక్షకుల వార్షికాదాయం రు. 1500లు మించకుండా వున్నట్లయితే అట్టివారు ప్రీ మరియు పోస్టు మెట్రిక్ కోర్సులకు ప్రభుత్వ స్కాలర్‌షిప్పులు యివ్వడానికి సంబంధించిన నిబంధనలు అర్హులు.

(III) ప్రభుత్వ స్కాలర్‌షిప్పులకొరకు దరఖాస్తుచేసే జాబితాలో పేర్కొనబడిన వెనుకబడిన తరగతులకుచెందిన విద్యార్థులు తహశీల్దారునుండిగాని లేక ఏ యితర అధికారినుండిగాని పొందిన ఎటువంటి ఆదాయ సర్టిఫికెట్‌ను చూపించాల్సిన అవసరం లేదు. తల్లిదండ్రులు లేక సంరక్షకులు అరవ/ఆమె తమ వార్షికాదాయానికి సంబంధించి యిచ్చిన ప్రకటన పత్రాన్ని దరఖాస్తుకు జతచేస్తే సరిపోతుంది. దరఖాస్తుదారుని తండ్రి మృణించి వున్నట్లయితే అటువంటి సందర్భంలో మాత్రమే సంరక్షకుని వార్షికాదాయం ఆమోదింప బడుతుంది.

(IV) ప్రభుత్వ స్కాలర్‌షిప్‌ల కొరకు దరఖాస్తు చేసే అర్థికంగా వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు తమ తలిదండ్రులు, లేక సంరక్షకుల ఆదాయ సర్టిఫికెట్లను తహశీల్దారు నుండి గాని లేక సబ్ తాలూకా కేంద్రంలో, స్వతంత్రంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దారు నుండి గాని పొంది పంపాలి. దరఖాస్తుదారుని తండ్రి మరణించిన సందర్భంలో సంరక్షకుని వార్షికాదాయం ఆమోదింప బడుతుంది.

(V) ప్రీ మరియు పోస్టు మెట్రిక్ కోర్సులు చదువుతున్న, జాబితాలో పేర్కొనబడిన వెనుక బడిన తరగతులకు చెందిన విద్యార్థులు ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తు చేసుకునే అట్లయితే కులం సర్టిఫికేట్‌పై రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ఏ గజిటెడ్ ఆఫీసర్‌తో నైనా, లేక రాష్ట్రంలోని మున్సిపాలిటీలో మరియు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్

సంజీవరెడ్డి ఎన్నిక ఖాయం

మిగతా పాతిక నామినేషన్లలో ఒకటీ సరిగాలేని స్థితి

న్యూఢిల్లీ, జులై 18

రాష్ట్రపతి పదవికి శ్రీ నీలం సంజీవరెడ్డి పోటీలేకుండా ఎన్నికవడం ఖాయం.

నేటి సాయంత్రం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగిసే సమయానికి రాష్ట్రపతి ఎన్నిక రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీఅవతార్ సింగ్ రికేజ్ కు 26 నామినేషన్లు వచ్చాయి

శ్రీ సంజీవరెడ్డి దాఖలు చేసిన నాలుగు నామినేషన్లు తప్ప అన్నిటికి ఎన్నికకు కావలసిన చట్టబద్ధమైన అవసరాలు కొరవడ్డాయి.

రేపు న్యూఢిల్లీ. ఉపసంహరణ గడువు జులై 21 సాయంత్రం 3 గంటలకు లాంఛన ప్రాయంగా ప్రకటన చేస్తారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టం మేరకు అభ్యర్థిని కనీసం పదిమంది ఓటర్లు ప్రతిపాదించాలి. మరో పది మంది బలపరచాలి. అభ్యర్థి నామినేషన్ దాఖలు సమయంలో రు. 2500 ధరావతు చెల్లించాలి.

సంజీవరెడ్డితో సహా అరుగురు అభ్యర్థులు మాత్రమే ధరావతు కట్టారు. మిగిలినవారు డబ్బు కట్టకుండానే నామినేషన్లు వేశారు.

ఒక్క సంజీవరెడ్డి నామినేషన్లను తప్ప ఇతర అభ్యర్థుల లేక్వరా నామినేషన్లను ఏ రాజకీయ పార్టీ బలపరచలేదు.

గతంలో 5 సార్లు (1952. 57 62, 67, 69) రాష్ట్రపతి ఎన్నికలు జరిగాయి. అన్నిటిలోనూ ఎన్నికయేందుకు ఎమ్మార్వం అవకాశంలేని వ్యక్తులు నామినేషన్లు దాఖలు చేశారు.

కనుక 1952 నాటి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక చట్టాన్ని 1974 మార్చిలో ప్రభుత్వం సవరించి అభ్యర్థులను పదిమంది ప్రతిపాదించాలనీ, పదిమంది బలపరచాలనీ, రు. 2500 ధరావతు చెల్లించాలనీ తెలిపింది అభ్యర్థి ఎన్నికయేందుకు కావలసిన ఓట్లలో అరవవంతు ఓట్లు రావాలని ధరావతు కోల్పోతాడు.

పరిణామం 1974 ఆగస్టులో వఖ్రుద్దీన్ అలీ అహ్మద్, త్రిదిప్ చౌధరీల మధ్య జరిగిన ఎన్నికలో అభ్యర్థుల సంఖ్య బాగా తగ్గింది,

మొదటి రాష్ట్రపతి ఎన్నికలో డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో ఐదుగురు పోటీచేశారు. ఆయనకు 50 07 400 ఓట్లు వచ్చాయి.

రెండో ఎన్నిక 1957)లో ముగ్గురు పోటీ చేయగా 4 59 698 ఓట్లతో రాజేంద్రప్రసాద్ తిరిగి ఎన్నికయ్యారు.

మూడవ ఎన్నిక (1962) లో ముగ్గురు పోటీచేయగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 5 53 067 ఓట్లతో ఎన్నికయ్యారు.

వాస్తవ ఎన్నిక [1967] లో 17 మంది రంగంలో నిలిచారు కాని పోటీ శ్రీ జాకీర్ హుస్సేన్. శ్రీ కోకా సుబ్బారావుల మధ్య కేంద్రీకృతమైంది. హుస్సేన్ కు 4 7 1244 ఓట్లు, సుబ్బారావుకు 3,63, 977 ఓట్లు వచ్చాయి.

అంతకుముందు ఎన్నికల్లో ఇద్దరు ముగ్గురే రంగంలో దిగేవారు పోటీకి ఎలాంటి చట్టబద్ధమైన అంక్షలూ లేక పోవడంతో అనేక మంది 1967 లో పోటీకి నిలిచారు. వారికి ఎన్నికయ్యే అవకాశం బొత్తిగా లేదని బాగా తెలుసు. ఆ ఎన్నికలలో 9 మంది అభ్యర్థులకు కనీసం ఒక్క ఓటయినా రాలేదు అంటే కనీసం వారిని ప్రతిపాదించినవారే ఓటు చేయలేదన్నమాట.

రాష్ట్రపతి ఎన్నిక అనేది చాలాబరు

సాధ్యమైనంత త్వరలో మంత్రివర్గ విస్తరణ

ప్రధాని శ్రీమొరార్జీ వెల్లడి

న్యూఢిల్లీ, జులై 18

సమయం లభించగానే, తన పార్టీ సహచరులను గురించి తెలుసుకొన్న తరువాత సాధ్యమైనంత త్వరలో మంత్రి వర్గం విస్తరణ జరుపుతానని నేడు రాజ్యసభలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ తెలియచేశారు. చాలా మంది కొత్తవాడు కావడం చేత వారితో సంబంధాలు పెట్టుకొనడం, విధి విషయాలను అందనా చేయడం అవసరమని ఆయన అన్నారు.

ప్రధాని ప్రత్యేక పెట్టిన మోటారు వాహనాల సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ భూపేష్ గుప్తా మంత్రి వర్గం విస్తరణలో జరుగుతున్న జాప్యానికి అందోళన తెలిపి ఎక్కువ మంత్రులను త్వరలో నియమించాలని కోరారు.

ఎక్కువమంది మంత్రులుండాలన్న శ్రీ భూపేష్ గుప్తాలో ప్రధానిశ్రీ మొరార్జీదేశాయ్ అంగీకరించారు.

ఇంతవరకు తాను చేయకపోవడం వలన నిజంగా వత్తిడి మూలంగానేనని, ఆ విషయాలోకి తాను పోదలచటం లేదని అన్నారు.

ఎక్కువమంది మంత్రులను నియమించడం అనేది ప్రభుత్వ సానుకూలతకు సంబంధించిన సమస్య అని ఆయన అన్నారు.

లోక్‌సభచే ఆర్థిక బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, జులై 18

ఆర్థిక బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది దీనిలో జనతా ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లలో ప్రతిపాదనలు అమలులోకి వచ్చాయి. గత వారం ఆర్థిక మంత్రి శ్రీ హెచ్.ఎం. పటేల్ 21 6 కోట్ల మేరకు ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన సవరణలు బిల్లులో ప్రవేశ పెట్టబడ్డాయి దీనిలో బడ్జెట్ పై అన్ని దశలలో సభ పటిష్ఠంగా పూర్తి అయింది.

పార్టీ ఫిరాయింపులు కొనసాగాలని నానాజీ దేశ్‌ముఖ్

విశాలాంధ్ర విలేకరి

హైదరాబాద్, జులై 18

రాష్ట్రంలో జనతాపార్టీ నిర్మాణ సమస్యలను పరిశీలించటానికి అవసరమైతే పునర్వ్యవస్థీకరించటానికిగాను జనతాపార్టీ కార్యవర్గం శ్రీయుతులు ఉల్లా పెర్నాండెజ్, వీరేంద్రషాలను నియమించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ పేర్కొన్నట్లు విలేకరులకు సమావేశంలో తెలిపారు.

నిర్మాణ సమస్యలను పరిష్కరించటానికి కార్యవర్గం ప్రతి రాష్ట్రానికి ఇద్దరు పరిశీలకులను నియమించిందని ఆయన తెలిపారు. ఆగస్టు 5 వ తేదీ నాటికి అన్ని రాష్ట్రాల సమస్యలు కేంద్ర కమిటీకి నివేదించవలసిందని ఆయన అన్నారు. అవసరమైనచోట పునర్వ్యవస్థీకరించబడిన కమిటీలు కూడా ఆ నాటికి ఏర్పాటు చేయబడతాయని అన్నారు.

గోవా పెనుతూ ఇక్కడ అగినపుడు ఆయన విలేకరులతో మాట్లాడారు.

ఆంధ్రప్రదేశ్ జనతా పార్టీ కమిటీ పునర్. నిర్మాణ అవసరతపై ఇంకా ఎలాంటి అవగాహనకు రాలేదని అన్నారు.

రాష్ట్ర జనతాసభకు ఎన్నికల విషయాన్ని వస్తావించగా రాష్ట్ర జనతాసభలో గడువును అరు సంవత్సరాలకు పొడిగిస్తూ చేసిన 42 వ రాజ్యాంగ సవరణను రద్దు చేయటానికి వచ్చే పార్లమెంటు సమావేశంలో బిల్లు ప్రవేశ పెడతామని అన్నారు.

జనతా పార్టీ పార్టీ ఫిరాయింపులకు వాస్తవంగా వ్యతిరేకమైతే రాజ్యసభలోని కాంగ్రెస్ సభ్యులు జనతాలో చేరే అవకాశం వుండేది కాదని ఒక విలేకరి వెల్లడించగా అత్యవసర పరిస్థితి కాలంలో మీసాను దుర్వినియోగపరిచినందున దాన్ని రద్దు చేస్తామని జనతాపార్టీ హామీయిచ్చింది. అయితే అవసరమైతే చట్టాన్నాపాడులు, క్రమ విక్రయదార్లపై ఈ చట్టాన్ని వినియోగించాలని జనతాపార్టీలోని కొంతమంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు.

ఫరక్కా సమస్యపై జులై 28 న చర్చలు

ఫరక్కా, జులై 18

గంగా జలాల పంపిణీపై ఫరక్కా సమస్య భారత-బంగ్లాదేశ్ ల మధ్య ఢాకాలో ఈనెల 28 న తిరిగి అధికార స్థాయి చర్చలు జరుగుతాయని నేడిక్కడ అధికారయుతంగా ప్రకటించారు.

భారత ప్రతినిధి వర్గం గతంలో ఢాకాలో నర్వహించిన సందర్భంగా కుదిరిన అవగాహన అనంతరం ప్రస్తుతం రెండవ దఫా చర్చలు జరుగ నున్నాయి.

భారత్-సోవియట్ ఒప్పందం

మాస్కో, జులై 18

సోవియట్ యూనియన్‌కు 19/7 నవంబరు నాటికి 357 కిలోమీటర్ల పెట్రోలైన్ కేబుళ్ళను సరఫరా చేయటానికి పచ్చం ధించి భారత దేశం నేడు సోవియట్‌తో కాంట్రాక్టును కుదుర్చుకున్నది.

హిందూస్థాన్ కేబుల్స్‌లో ఉత్పత్తిఅయ్యే వీటిని సోవియట్‌కు ఎగుమతి చేయడం ఇదే ప్రథమం. దీని విలువ రు. 40 లక్షలు.

పార్టీ ఫిరాయింపులపై ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వైఖరి

హైదరాబాద్, జులై 18

పార్టీ ఫిరాయింపులపై ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ వైఖరి ఏమిటి అని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ జలగం వెంగళరావు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు.

పార్టీ ఫిరాయింపులు ఆపాలని కాంగ్రెస్ పక్షం కోరుతుంది. ఇప్పటికే ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం తన అభిప్రాయాన్ని తెలియచేసింది. ఈ విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ తో మాట్లాడుతాను. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం తన అభిప్రాయాన్ని తెలియచేసింది. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం తన అభిప్రాయాన్ని తెలియచేసింది. ఈ విషయంలో ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పక్షం తన అభిప్రాయాన్ని తెలియచేసింది.

శ్రీమతి గాంధీ బహిష్కరణకు జె. పి. సూచనపట్ల హర్షం

కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 18

కాంగ్రెస్‌నుండి శ్రీమతి గాంధీ బహిష్కరణకై జయప్రకాష్‌నారాయణ్ ఇచ్చిన సలహాను రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కాళీముఖర్జీ నేడిక్కడ హర్షించారు.

కాంగ్రెస్‌పార్టీ ప్రయోజనాలూ, దేశ ప్రయోజనాలద్రుష్ట్యా కాంగ్రెస్ వారంతా ఈ సలహాను ఆమోదించాలన్నారు. గతంలో పలువురు కాంగ్రెస్‌వాదులు ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. నారాయణ్ పలహా తాజా ఇది మరింత పటిష్టమయిందన్నారు.

ఈ విషయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీబ్రహ్మానందరెడ్డి, పార్లమెంటరీ పార్టీ నాయకుడు శ్రీచవాన్‌లు చొరవ తీసుకుని ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.

జయప్రకాష్ చెప్పినట్లుగా జనతాపార్టీకి జాతీయ ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌కు భవిష్యత్ ఉందన్నారు.

ఉత్తరప్రదేశ్ శాసనమండలిలో ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, జులై 18

హోమియోపతి కాలేజి విద్యార్థులను అరెస్టు చేయడం విద్యార్థుల డిమాండ్లను గురించి సభకు తెలియచేయక పోవడంతో నేడు ఉత్తర ప్రదేశ్ శాసన మండలిలో మొత్తం ప్రతిపక్ష సభ్యులు సభనుండి 5 నిముషాలు వాకౌట్ చేశారు.

హోమియోపతి విద్యార్థుల అందోళనకు సంబంధించిన వివరాలను సభకు తెలియచేస్తానని ప్రభుత్వం ఇచ్చిన సహకారాన్ని సభ్యులు శ్రీ వీరేంద్ర స్వరూప్ దృష్టికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ బహుగుణ పాయింట్ అఫ్ ఆర్డర్ ద్వారా లేవనెత్తారు.

ఆ తరువాత మొత్తం ప్రతిపక్షం సభ నుండి వాకౌట్ చేసింది.

వీరోచిత పోరాటంచేసిన యూనియన్‌ను విచ్ఛిన్నంచేసే నీచమైన ఎత్తుగడలు సాగవు!

కొత్తగూడెంలో బేరియం కెమికల్స్‌లో వాస్తవాలను మరుగుపరిచి, కార్మికులను రెచ్చగొట్టజూసిన విచ్ఛిన్నకర శక్తులకు మజ్దూర్ యూనియన్ హెచ్చరిక

కొత్తగూడెం, జులై 19

కొత్తగూడెం బేరియం కెమికల్స్ ఫ్యాక్టరీలో జూన్ 23 నుండి 27 వరకు జరిగిన "దట్టుదుడ్డమైన సమ్మె"లు కార్మికులను రెచ్చగొట్టే కొన్ని యూనియన్ విచ్ఛిన్న శక్తులు దుష్ప్రచారం. కొన్ని పత్రికల వర్గ భాష్యాలే కారణమని ఎ. ఐ. టి. యు. సి కి చెందిన బేరియం కెమికల్స్ మజ్దూర్ యూనియన్ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది

సింగరేణి గని కార్మికుల అండదండలతో వీరోచిత పోరాటం సాగించి కార్మికుల కెన్నో విజయాలు సాధించిన యూనియన్‌ను విచ్ఛిన్నం చేసేందుకు "గుండు సక్కల్లా" కాచుకున్న కొందరు దుర్బుద్ధులు, అవాదకవాదులు పన్నిన మోసపు ఎత్తుగడే యీ సమ్మె అని ఆ ప్రకటన పేర్కొంది.

వాస్తవాలు మరుగునపరచి, యూనియన్‌ను విచ్ఛిన్నం చేయాలనుకున్న విచ్ఛిన్నకర శక్తులు కార్మికులనెంతో కాలం మభ్యపెట్టలేవని యిలాంటి వీరమైన ఎత్తుగడలను కార్మికులు సాగనివ్వరని ప్రకటన హెచ్చరించింది.

అవాదక. యూనియన్ విచ్ఛిన్నకర శక్తుల మోసపు ఎత్తుగడను, వాటిని గోరంతలు కొండంతలుగా చిత్రించిన పత్రికల వర్గ భాష్యాలను నమ్మవద్దని. ప్రశాంతంగా ఒప్పందం స్వరూపాన్ని అర్థం చేసుకొని, హక్కులు సాధనకై ఐక్యంగా నిలవాలని కార్మికులకు విజ్ఞప్తి చేసింది

కల్వకుర్తి తాలూకా కమ్యూనిస్టు సమితి ఏర్పాటు

మహబూబ్‌నగర్ జులై 19

మహబూబ్‌నగర్ జిల్లాలో మూడవదంగా ఏర్పాటైన కల్వకుర్తి తాలూకా కమ్యూనిస్టు సమితి సర్వసభ్య సమావేశం యిటీవల వారగొండ గ్రామంలో శ్రీ డి విశ్వనాథం, శ్రీ ఎస్ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశానికి ప్రదేశ్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎస్. మదాకరరెడ్డి నల్గొండజిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. రామకర్మ (ఎం.ఎల్.ఎ) జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. లింగారెడ్డి హాజరై వందేళ్లు ఇచ్చారు.

సమావేశానికి 123మంది పార్టీ సభ్యులు. 300 మంది సానుభూతిపరులు హాజరయ్యారు.

అంతకుముందు శ్రీ వి. రామకర్మ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.

సమావేశంలో శ్రీ డి. కోదండం కార్యదర్శిగా 11 మందితో కమిటి ఎన్నుకొన్నారు.

పేరాల ఉక్కుఫ్యాక్టరీ నత్వరం స్థాపించాలని, కల్వకుర్తిలో అముదాల ఫ్యాక్టరీని నెలకొల్పాలని, నక్సలైట్లను విడుదల చేయాలని, వ్యవసాయ కార్మికుల కనీస వేతన చట్టం అమలుకు యంత్రాంగాన్ని నియమించాలని కోరుతూ సమావేశం తీర్మానించింది.

శ్రీ విశ్వనాథం వందన సమర్పణ చేశారు.

కల్వకుర్తి తాలూకా యువజన సదస్సు

వారగొండ గ్రామంలో కల్వకుర్తి తాలూకా యువజన సదస్సు యిటీవల జరిగింది.

సదస్సుకు శ్రీ ప్రభాకరరెడ్డి అధ్యక్షత వహించారు.

సదస్సులో శ్రీయుతులు వి. రామకర్మ, లింగారెడ్డి. కె. రామకృష్ణాదారి. వీరన్న గౌడ్ ప్రభృతులు పాల్గొన్నారు.

యువజన సమస్యా కార్యక్రమాలపై నిర్దేశకను తర్చించి ఆమోదించిన వీధిన తాలూకా యువజన సమాఖ్యకు అధ్యక్షులుగా శ్రీ ఎస్. కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ డి. విశ్వనాథం. సహాయ కార్యదర్శిగా శ్రీపాండు రంగారావు. కోశాధికారిగా శ్రీ నారాయణ మరో 9 మందితో కమిటీని ఎన్నుకొన్నారు.

జిల్లా యువజన సమాఖ్య నాయకులు శ్రీ రామకృష్ణ, శ్రీ వీరన్నగౌడ్‌లు వందేళ్లు విచ్చారు.

రాజ్యసభ నూతనసభ్యుల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, జులై 18

నూతనంగా ఎన్నికయిన తొమ్మిది మంది రాజ్యసభ సభ్యులు నేడు పార్లమెంట్ స్వీకారం చేశారు.

ఇందులో ఏడుగురు జనతాపార్టీకి, ఇద్దరు కాంగ్రెసుకు చెందినవారు.

పార్లమెంట్ స్వీకరించినవారు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్. మాజీ విదేశాంగ మంత్రి శ్రీ దినేష్‌సింగ్, శ్రీయుతులు సజ్జన్‌సింగ్. టి. వి. చంద్రశేఖరప్ప. బాలేశ్వరదయాళ్ శివశంకర్. పతిత పావన్ పర్దాన్, కె. టి. అష్టానా, గజేంద్రసింగ్, ప్రేమ్ మనోహర్.

పారిశ్రామిక సంబంధాలపై సిఫారసులకు కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 18

దేశంలో పారిశ్రామిక సంబంధాలపై సమగ్ర చట్టాన్ని రూపొందించటంపై సిఫారసులు చేయటానికి కేంద్ర ప్రభుత్వం 30 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రవీంద్ర వర్మ అధ్యక్షతనగల ఈ కమిటీ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌వంటి జాతీయ త్రైపాక్షిక సలహా మండలుల స్వరూపం, ప్రాతినిధ్య పద్ధతి సమీక్షించి అవసరమైన మార్పులను సిఫారసు చేస్తుంది. రెండు నెలల్లో విధేయికను సమర్పించాలని కమిటీని ప్రభుత్వం కోరింది.

కమిటీలో ఎ ఐ టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాస్తవ ఐఎన్. టి. యు సి. నాయకులు శ్రీ డి. రామానుజం, సి. ఐ. టి. యు నాయకులు శ్రీ ఏ. రామమూర్తి ప్రభృతులు వున్నారు.

ఆస్తి పన్ను తగ్గింపుకై సత్యాగ్రహం

విజయవాడ, జులై 18

పట్టణ ప్రాంతాల్లో ఇళ్ళ పన్ను తగ్గిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోక పోవడానికి నిరసనగా సత్యాగ్రహం చేయాలని విజయవాడ రేట్ పేయర్ల అసోసియేషన్ నిర్ణయించింది.

మునిసిపల్ ఆఫీసు ముందు జరగనున్న ఈ అందోళన ఎప్పటినుండి ప్రారంభమవుతుందో రేపు అసోసియేషన్ కార్యవర్గం నిర్ణయిస్తుందని సంఘ అధ్యక్షులు శ్రీ టి వి ఎస్. చలపతిరావు నేడొక ప్రకటనలో తెలిపారు.

ఆస్తి పన్ను తగ్గింపు జరగుతుందని ప్రభుత్వమూ ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు పదే పదే హామీలిస్తున్నప్పటికీ అవగణలో ఏమీ కనిపించడంలేదు. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యమే కారణమన్నారు.

ఆర్. యం. యస్. ఉద్యోగుల అందోళన

విజయవాడ, జులై 18

సిబ్బంది తగ్గింపుకు నిరసనగా విజయవాడలోని ఆర్. యం. యస్. ఉద్యోగులు ప్రత్యక్ష కార్యాచరణను ప్రారంభించారు.

విజయవాడలోని ఆర్. యం. యస్, హెచ్. ఆర్. ఒ, లోని ముగ్గురు హెడ్ మెయిల్ గార్డుల స్థానాలు తగ్గించి మెయిల్ గార్డులుగా మార్చటం, వాటిపై తరువాత ఉద్యోగుల పోస్టులను తగ్గించి అవసరాన్ని మోసపరచడం జరిగింది. దానిపై ఆంధ్ర సర్కిల్ పోస్టు మాస్టర్ జనరల్‌కు విజ్ఞప్తి చేసినా పలితం లేకపోగా యీ నెల 11 వ తేదీ నుండి మరో 3, నాలుగవ తరగతి పోస్టులను తగ్గించారు.

ఈ పరిస్థితిలో అందోళన మినహా మార్గంలేక యీ నెల 15 నుండి 17 వ తేదీవరకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి పనులకు హాజరయ్యారు. ఈ రోజునుండి ఆఫీసుల ముందు ప్రదర్శనలు ప్రారంభించారు, 20 వ తేదీవరకు ప్రదర్శనలు జరుగుతాయి.

అందోళనలో భాగంగా 21 నుండి 24 వ తేదీ వరకు దర్నా. 25 నుండి 27 వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తారు.

ఉద్యోగుల అందోళనను జిల్లాపరచి సంఘీభావం తెలియచేయవలసిందిగా తోటర తంతి తపాలా శాఖ ఉద్యోగుల సంఘానికు ఇతర యూనియన్లకు ఆర్. యం. యస్. హెచ్. ఆర్. వో "పై" డివిజన్ ప్రాంతి కార్యదర్శి శ్రీ డి. వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

నిరుద్యోగుల సంఘం ఏర్పాటు

అంబాజీపేట జులై 19

తూర్పు గోదావరి జిల్లా కొనసీమలోని నిరుద్యోగులు యిటీవల వి. గన్నవరం జిల్లా పరిషత్ హైస్కూలులో సమావేశమై జాతీయ కార్యవర్గం ఎన్నుకున్నారు.

సమావేశానికి శ్రీ వై. కొండలరావు అధ్యక్షత వహించారు సుమారు 25 మంది హాజరయిన యీ సమావేశంలో యీ క్రింది తీర్మానాలు చేశారు; 1] శాశ్వత సంఘం ఏర్పాటు చేయుట, 2] ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీ నిరుద్యోగ ప్రతినిధులకు స్థానం కల్పించుట 3] ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజీద్వారా పంపే అభ్యర్థిని శాశ్వతంగా ఉద్యోగంలో నియమించుట ఒక స్థానానికి ఒకే అభ్యర్థిని పంపించుట గురించి 4] ఒకసారి రిజిస్టరయిన అభ్యర్థి ఉద్యోగం వచ్చే వరకూ ఆ నెంబరు మీదనే కొనసాగుట్లు రెన్యూవల్ చేయకుండా ఆదేశా జివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శాశ్వాలక కమిటీకి అధ్యక్షులుగా శ్రీ ఎం. డి రజాక్, కార్యదర్శిగా శ్రీ డి. కేదారేశ్వరరావు. కోశాధికారిగా శ్రీ కె. లక్ష్మీనారాయణస్వామి, శ్రీ ముక్కామల సూర్యనారాయణమూర్తి, కె. రాధాకృష్ణ మూర్తి ఎన్నికయారు.

ఒడ్డుపాలెంలో 40 ఇళ్లు దగ్ధం

మార్కాపురం, జులై 19

ప్రకాశంజిల్లా మార్కాపురం తాలూకా ఒడ్డుపాలెంగ్రామ త్రైస్థవపాలెంలో ఈనెల 13 వ తేదీ రాత్రి అగ్నిప్రమాదం సంభవించి 40 ఇళ్ళు కాలిపోయాయి

అందరూ నిద్రపోతున్న సమయంలో యీ ప్రమాదం జరిగింది. పైగా ఇళ్ళు ఒక దానికి మరొకటి అనుకుని వున్నందున మంటలు ఆర్పటం సాధ్యంకాలేదు. ఇళ్ళలో ఉన్న అన్ని వస్తువులతోబాటు కోళ్ళు, పశువుల మేతకూడా కాలిపోయాయి.

నష్టపోయిన యీ పేదవ్యవసాయ కార్మికులకు గ్రామస్తులంతా రెండురోజుల భోజనం పెట్టారు. దాదాపు 10 బస్తాల ధాన్యం ప్రోగుచేసి బాధితులందరికీ పంచిపెట్టారు.

అగ్నిబాధితులను తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఆర్. వెంకయ్య, కమిటీ సభ్యులు శ్రీ దేవి జాలయ్య, ముడి వేముల సర్పంచ్ శ్రీ దేవిపాని యోగయ్యలు పరామర్శించారు. కట్టు వస్త్రాలతో సర్వస్వం కోల్పోయిన వీరికి ఆర్థికసహాయంచేయాలని పభుత్వానికి కొనుగోలు చేసుకొనేందుకు రుణాలివ్వాలని వారు విజ్ఞప్తి చేశారు.

విజయవాడలో కేంద్ర మంత్రులకు పలు సంస్థల మెమొరాండాలు

విజయవాడ, జులై 18

అత్యవసరపరిస్థితిలో అస్వస్థి పడుతున్న, జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోగుల సమస్యలకు సంబంధించి అనుసరించిన వైఖరిపై వెంటనే జోక్యం చేసుకుని, కార్మిక, ఆర్థిక మంత్రులతో చర్చించి వారిని సరిష్కరించడానికి చర్యలేమీ తీసుకోవలసిందిగా జనరల్ ఇన్సూరెన్సు ఉద్యోగుల యూనియన్, దక్షిణ మండలం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, రైల్వే మంత్రి శ్రీ మధుదండావతేలకు విజ్ఞప్తి చేసింది.

యూనియన్ తరపున కార్యదర్శి శ్రీ యస్. చంద్రహాసరావు, తదితరులు మొన్న యిక్కడ మంత్రులను కలుసుకుని అస్వస్థి ప్రభుత్వం జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ తీసుకున్న ఏకపక్ష తర్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు.

ప్రెసిడెంట్ పండ్ వత్తకానికి ఏకపక్షంగా సవరణచేయడం, బోనస్‌కు అర్హత లేకుండా చేయడం, ఈ పరిక్రమలో మేజారిటీ యూనియన్‌ను అంటే జనరల్ ఇన్సూరెన్సు ఎంప్లాయిస్ అసోసియేషన్‌ను గుర్తించకుండా పోవడం తదితరాలకు పాల్పడ్డాయని వారు తెలిపారు.

అందువల్ల, ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకుని, కార్మిక, ఆర్థిక మంత్రులతో చర్చించి ఈ సమస్యలను పరిష్కరించడానికి కృషిచేయవలసిందిగా వారు మంత్రులకు విజ్ఞప్తిచేస్తూ మెమొరాండం సమర్పించారు.

మచిలీపట్నం యల్. ఐ. సి. ఉద్యోగులచే మెమొరాండం

యల్ ఐ సి. ఉద్యోగుల రెండు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషిచేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ మచిలీపట్నం డివిజన్ యల్. ఐ. సి. ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. డి. హనుమంతరావు కేంద్ర మంత్రులు శ్రీయుతులు జార్జి ఫెర్నాండెజ్. మధుదండావతేలకు ఒక మెమొరాండం సమర్పించారు.

అత్యవసర పరిస్థితిలో అస్వస్థి ప్రభుత్వం 19/6, యల్. ఐ సి. పెన్షన్ స్కీం మాడిఫికేషన్ యాక్టును ఆమోదించడంవల్ల యల్. ఐ సి. ఉద్యోగులకు రావలసిన న్యాయమైన 15 శాతం బోనస్ లేకుండా పోయిందని, ఉద్యోగులు, యాజమాన్యం మధ్య ద్వైపాక్షిక ఒప్పందాన్ని గౌరవించడం జరుగుతుందని జనతా నాయకులు ఎన్నికల ప్రచార సందర్భంగాను, మంత్రులైన తర్వాత హామీ యిచ్చారని. 3 మాసాలు గడిచినప్పటికీ ప్రభుత్వం యింకా ఎటువంటి నిర్ణయం గైకొనలేదని ఆయన తెలిపాడు.

అలానే నిర్బంధ పొదుపు పథకం మొత్తాన్ని తెలిపిస్తామన్న హామీ పైకం జనతా నాయకులు పూర్తిగా నెరవేర్చలేదన్నారు.

అందువల్ల పై రెండు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేయవలసిందిగా ఆయన వారికి విజ్ఞప్తి చేశారు.

రాయనపాడు వ్యవసాయ దారులచే

కృష్ణాజిల్లా,రాయనపాడు రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్షాపులో ఉద్యోగానికి సంబంధించి ఆ గ్రామస్థులకే ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తిచేస్తూ రాయనపాడు వ్యవసాయదారుల కమ్యూనిస్టు శ్రీ బి. అచ్చిరాజు ప్రభృతులు రైల్వేమంత్రి శ్రీ మధుదండావతేకి ఒక మెమొరాండం సమర్పించారు.

అయితే, వర్క్షాపులో అధికారులు అగ్రామస్థులకుగాని, చుట్టుప్రక్కల గ్రామాల వారికిగాని ప్రాధాన్యత యివ్వకుండా తమకు అనువైన ఐయటీవారిని లేక సిపాయిలను తీసుకు వచ్చిన వారిని నియమిస్తున్నారని ఆయన తెలిపారు.

అలానే. కొంతమంది క్యాజువల్ కార్మికులు పూర్తిగా అర్హులైనా వారి నియామకాలు అధికారులు ధృవీకరించలేదని పేర్కొన్నారు.



జిల్లా క్రీడాసంఘాలు శ్రీ ఎ. వి. యస్. రెడ్డిని సన్మానించిన సందర్భంగా ఆయనకు సంఘాల తరపున జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ యస్. వీరనారాయణరెడ్డి మొమెంటోను బహూకరిస్తున్న దృశ్యం

విజయవాడ,విశాఖసిటీబస్ రూట్లజాతీయంలో జాప్యం

శాసనమండలిలో అన్నిపక్షాల సభ్యుల విమర్శ

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జులై 18

విజయవాడ, విశాఖపట్నం సిటీబస్ సర్వీసులను జాతీయం చేయటంలో ప్రభుత్వ జాప్యాన్ని నేడు శాసనమండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు. వెంటనే ఈ రెండు పట్టణాల సిటీబస్‌లను జాతీయం చేయాలని డిమాండ్ చేశారు.

అయితే వచ్చేవర్షా ప్రణాళిక ముగిసేలోగా అంటే 1979 లో బస్‌లను జాతీయం చేస్తామని, ఈ సంవత్సరంలో ఎట్టి పరిస్థితుల్లోనూ అది సాధ్యం కాదని రవాణా మంత్రి శ్రీ చిట్టూరి హనుమయ్య తెలియజేశారు.

శ్రీ యుతులు వై. వి. కృష్ణారావు, రామచారి, ఎల్. ఎస్. రాజు, కొశయ్య తదితరులు వెంటనే ఈరెండు పట్టణాల సిటీ బస్సులను స్వాధీన పరచు

పేద వర్గాలకు సహకరించాలని పోలీసు శాఖకు ఉత్తర్వులుజారీ

—శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, జులై 18

ప్రభుత్వం ప్రకటిత విధానం మేరకు పేదవర్గాలకు సహకరించాల్సిందిగా పోలీసు గార్డులకు ఉత్తర్వులుజారీచేసిందని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి శాసనసభలో వెల్లడించారు.

వార్షిక బడ్జెట్‌పై పోలీసు - అగ్నిమాపక శాఖల పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ వెంగళరావు "ఈ ఉత్తర్వుల అమలులో క్రింది స్థాయి ఉద్యోగులు సహకరించనిమాట వాస్తవమేనని అయన ఒప్పుకున్నారు.

శ్రీ శ్రీకృష్ణ (కమ్యూ) మాటనను ప్రస్తావిస్తూ అయన పై విధంగా తెలిపారు.

ముఖ్యమంత్రి తన సమాధానాన్ని కొనసాగిస్తూ "మారిన కాలానికి అనుగుణంగా ఈ శాఖను మార్చాల్సిన అవసరం వుందని ప్రభుత్వం గుర్తించిందని కాని, ఇదిఒక్కరోజులో సాధ్యమయ్యే పనికాదని" అయన అన్నారు.

ఈ శాఖలోని అవినీతి పరులను, అసమర్థులను పెక్కు మందిని నిర్బంధంగా ఉద్యోగ విరమణ చేయించామని, అంత్యంత కీలకమైన సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాలకు ప్రత్యామ్నాయంలేని యువకులను నియమించినప్పటికి నూటికి 15 శాతం మాత్రం సక్రమంగా పనిచేస్తున్నారని అయిన వివరించారు.

కేంద్ర హోంశాఖమంత్రి శ్రీ చరణ్ సింగ్ ప్రతిపాదించిన "జాతీయ పోలీసు కమిషన్" నియామకం ఆవశ్యకతను ముఖ్య మంత్రి సమర్థించారు.

సహకార శాఖలోని అవకతవకల విచారణకు ప్రత్యేక బృందాల సంఖ్యను పెంచి త్వరితగతిని విచారణ జరిపించ యత్నిస్తున్నామన్నారు.

సత్సులైట్ల సమస్య

సత్సులైట్లుచేసిన హామీలకాలు కాంగ్రెసు సభ్యులు - వారిపై పోలీసులు చేసిన అత్యాచారాలంటూ ప్రతిపక్ష సభ్యులు ప్రసంగాలు ప్రస్తావించి యిటీవల మహిళా సత్సులైట్ నాయకురాలి ప్రకటన మేరకు జనతా ప్రభుత్వమైనా, కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమ అభిప్రాయం మారలేదని - సాయుధ పోరాటం కొనసాగిస్తామని అంటున్నారని అయినప్పటికి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వంగా సత్యనారాయణ, శ్రీ శ్రీకృష్ణల ప్రశ్నకు తీర్మానం మేరకు" పిన్నాక్షరంతో అయినాసరే ప్రభుత్వానికి అప్పగించినవారి పట్ల ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తుందన్న విధానాన్ని" ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఈ విషయంలో భార్గవ కమిటి నివేదిక జరుపుతున్నదని, అందులో సాధ్యమైనవాడ శిక్షింపబడతారని అయిన అన్నారు.

[illegible] ప్రభుత్వ అయితో కుమ్మక్కై రాజకీయ దురుద్దేశ్యంతో మా [illegible] లను, శేఖరలను ఈ అంశాన్ని లేవనెత్తుతున్నారని, అమాయకులైన ఇంజనీరింగ్ విద్యార్థులను తప్పుదోవ పట్టించినవారిపై విచారణ జరిపించాలని ఆయన అన్నారు.

ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్ చెయ్యాలంటూ మార్క్సిస్టుపార్టీ సభ్యులు శ్రీ ఓంకార్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావిస్తూ, మేము అధికారంలో కొనసాగే హక్కు మాకుందని కేంద్రం గుర్తించింది కనుక మీరుకూడా ఆ హక్కు మాకుందని అయిన అన్నారు.

శాసనసభలో వాగ్వివాదం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 19

సత్సులైట్లు. పోలీసుల తుపాకులపై కాంగ్రెస్, జనతాపార్టీ సభ్యుల మధ్య నిన్న శాసనసభలో వాగ్వివాదం జరిగింది.

వార్షిక బడ్జెట్‌లో పోలీస్, అగ్నిమాపక శాఖల ఎస్టిమేట్లపై చర్చల సమయంలో జరిగిన ఈ వాగ్వివాదంలో ముఖ్యమంత్రి పలు మాటలు జోక్యం చేసుకొన్నారు.

కాంగ్రెస్ సభ్యులు, శ్రీ కోనా ప్రభాకర రావు ప్రసంగిస్తూ "కొందరు పెద్దమనుషులు "అర్జెంటైజేషన్ ఫర్ పీపుల్స్ "లిబర్టీస్ డిమాండ్ కమిటీ," "విరసం", సి. "డి.ఎస్.యు" ఆర్.ఎస్.యు.", "ప్రోగ్రెసివ్ ఆర్గనైజేషన్ ఫర్ ఉమన్," "పీపుల్స్ యూనియన్ ఆఫ్ సివిల్ లిబర్టీస్"అనే ముసుగులో పుంటూ పోలీసులను తాంతాన్నిడిమోరలైజ్ చేయడంద్వారా సత్సులైట్ల హింసాకాండను కొనసాగించవచ్చునని ప్రయత్నిస్తున్నారని, పార్టీలు, వ్యక్తులు, ఎవరు ప్రభుత్వంలో వున్నా శాంతి భద్రతల పోలీసులే కాపాడతారని అనగానే ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ ఎ. శ్రీరాములు (జనతా) ఈ సభ పోలీసుశాఖ వార్షిక కేటాయింపులపై చర్చిస్తున్నదేకాని, సత్సులైట్ల విధ్వంసంపై కాదని" పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తారు

ముఖ్య మంత్రి : పాయింట్ ఆఫ్ ఆర్డరను ఒప్పుకుంటానుగాని మీ పక్షంవాడు ప్రస్తావిస్తుంటే వద్దని చెప్పకుండా ఇన్పుడెసు తాలేమిటి ?

శ్రీరాములు : అధికార పక్ష సభ్యులు ప్రసంగాలుచేస్తుంటే మేమంతా సత్సులైట్లను బలపరిచినట్లుగా వుంది, కాని మేమెప్పుడూ వారిని బలపరచలేదు భార్గవ కమిటీ విచారిస్తుండగా ఈ అంశంపైఇప్పుడు చర్చ అవసరము.

ముఖ్యమంత్రి: భార్గవకమిటీ వుందిగదా అని శ్రీ ఓంకార్ పూరుకోకుండా ప్రతిసారీ ఈ విషయం ప్రస్తావించడం జరుగుతుంది కదండీ.

శ్రీరాములు: మేము సత్సులైట్లను సంప్రదించడంలేదండి.

ముఖ్యమంత్రి: [ప్రతిపక్షం వెంటీ వైపు చూపిస్తూ] మిగతా మీ సభ్యులు మాట్లాడకుండా స్పీకర్ చూస్తానంతే నాకేమి అభ్యంతరంలేదు. మా వాళ్లు మాట్లాడారు.

శ్రీ అయ్యపరెడ్డి (జనతా) : పోలీస్ శాఖపై చర్చలో వారి అత్యాచారాలను పేర్కొంటున్నాము తప్ప సత్సులైట్లకు మద్దతు ఇవ్వడంలేదండి.

శ్రీ శ్రీనివాసులురెడ్డి (కాం) : అధ్యక్షా ప్రతిపక్షసభ్యులు "ఈవిధంగా మాట్లాడకూడదు" అంటూ అంశాలు విదించడం పట్ల అభ్యంతరం తెలుపుతున్నాను. ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై అధ్యక్షులవారు రూలింగ్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ దకరథరామిరెడ్డి (స్పీకర్) : ఈ పద్దుకు సంబంధించిన అంశాలను మాత్రమే సభ్యులు ప్రసంగించాలి.

శ్రీ ఓంకార్ (సి. పి. యం) : పోలీస్ పద్దుపై మాట్లాడేటప్పుడు అంశం రాకుండా ఎట్లా వుంటుంది.

ముఖ్యమంత్రి : మీరు మాట్లాడండి మేము మాట్లాడం అనడం బాగాలేదండి. శ్రీ శ్రీరాములుగారు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే నా కభ్యంతరం లేదన్నానంతే నండి.

అనంతరం స్పీకర్ శ్రీ కోనా ప్రభాకర రావును తన ప్రసంగాన్ని కొనసాగించాల్సిందిగా ఆదేశించడంతో మళ్ళీ సభ తర్చుకు కొనసాగెందుకు.

ఒంగోలు వి.వి.ఎం. కాలేజి టీచర్ల సమ్మె పరిష్కారం

(విశాలాంధ్ర విలేకరి)

ఒంగోలు, జులై 18

ఒంగోలు వి. వి. ఎం. కళాశాల యాజమాన్యానికి సమ్మె చేస్తున్న అధ్యాపకులకు నేడు ఒప్పందం కుదిరిన పరిణామంతో అధ్యాపకులు సమ్మె విరమించారు. ఈ ఒప్పందం ప్రకారం (వేతన కమిషన్ సిఫారసుల ప్రకారం మౌలిక వేతనాలను, (1.4.74 నుండి ఇంక్రిమెంట్లతో సహా) 30 శాతం ఎ.డి.ఎ హెచ్,ఆర్.ఎ సహా 1.4.75నుండి, చెల్లించడానికి అంగీకరించబడింది. మిగతా 70 శాతం ఎ.డి, ఎ. హెచ్. ఆర్. ఎ. మ కళాశాలకు ప్రభుత్వంనుండి గ్రాంట్లు అందిన తరువాత ఉపాధ్యాయులకు చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది.

జిల్లా కలెక్టరు శ్రీ వైద్యనాథ్ అయ్యర్ నాయకత్వం తీసుకొని యాజమాన్యం ప్రతినిధులు, ఉపాధ్యాయ ప్రతినిధుల మధ్య సమావేశం ఏర్పాటు చేసి ఒప్పందం కుదిరేందుకు కృషి చేశారు. సంప్రదింపులలో డి ఇ. ఓ. డి ఆర్. ఓ. లు కూడా పాల్గొన్నారు. దాదాపు 3 గంటలపాటు చర్చల అనంతరం ఒప్పందం కుదిరింది.

తాతాలు, బిర్లాలు, మఫత్‌లాల్ ఆస్తుల పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 19

గుప్త పెట్టుబడుల వివరాల పద్దెం అసలు ప్రస్తావన సందర్భంగా నేడు లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ తాతాలు, బిర్లాలు, మఫత్‌లాల్‌ల ఆస్తుల పెరుగుదలకు సంబంధించిన వివరాలిచ్చారు.

గత ప్రభుత్వం రాజ్యాంగంలోని అనేక సూత్రాలు, సోషలిజాన్ని గురించి ప్రచారం చేసినప్పటికి తాతాలు, బిర్లాలు, మఫత్‌లాల్ సంస్థల ఆస్తులు గత 30 సంవత్సరాలలో ఎన్నో రెట్లు పెరిగాయి కదా అని జనతా సభ్యులు శ్రీ కన్వీర్ లాల్‌గుప్తా అన్నారు.

సభ్యుని ప్రశ్నను దృవపరుస్తూ మంత్రి యీ క్రింది సమాధానమిచ్చారు. గత పాలకత్వానికి సంబంధించిన లెక్కలు తనవద్ద లేవని సమాచారం యీ క్రింది అందజేశారు.

1968 తాతాగ్రూప్ సంస్థల ఆస్తులు రు.505 కోట్లు వుండగా, 1974లో ఇవి రు. 729 కోట్లకు పెరిగాయి. ఇదే కాలంలో రు. 418 కోట్లువున్న బిర్లాల సంస్థల ఆస్తులు రు. 729 కోట్లకు పెరిగాయి. కొన్ని సంస్థలు తమవి కావని బిర్లాలు చెబుతున్నారు. అయితే వాటిని ప్రభుత్వం పరిశీలించవలసివుందన్నారు.

1969లో మఫత్‌లాల్‌ల ఆస్తులు రు. 173 కోట్ల నుండి 1974 లో రు 232 కోట్లకు పెరిగాయి. జె. కె. గ్రూప్ ఆస్తులు రు. 81 కోట్ల నుండి రు. 186 కోట్లకు, థాపర్స్ ఆస్తులు రు. 91 కోట్ల నుండి రు. 114 కోట్లు శ్రీ రామ్స్ ఆస్తులు రు. 109 కోట్ల నుండి రు. 114 కోట్లకు పెరిగాయి.

సేవింగ్స్‌అకౌంట్‌లపై వడ్డీ తగ్గింపు ప్రైవేటురంగానికి సాయపడటానికే

రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుల విమర్శ; మంత్రి తిరస్కృతి

న్యూఢిల్లీ, జులై 19

ఈ మాసంలో ప్రభుత్వ పెట్టుబడుల బ్యాంకు వడ్డీరేటు తగ్గించటం మార్పులు చేసేయోచన ప్రభుత్వానికిలేదని ఆర్థికమంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ నేడు రాజ్యసభలో చెప్పారు. దీర్ఘకాలిక పెట్టుబడులను ప్రోత్సహించడానికి రిజర్వు బ్యాంక్ ఈ దర్యాప్తుకున్నదన్నారు.

కాంగ్రెస్‌సభ్యులు అనేక ప్రశ్నలను జవాబిస్తూ శ్రీ పటేల్ సేవింగ్స్ బ్యాంక్‌అకౌంట్, కరెంటు అకౌంట్‌లా గాక సేవింగ్స్ అకౌంట్‌లా మొట్టమొదటిసారిగా వివియోగించ బడుతోందని చెప్పారు.

సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ దాదులచే పరిమితంగా చెక్కులు ఉపయోగించడాన్ని అనుమతించే నూతన నమ పరిశీలిస్తానని శ్రీ హెచ్. డి. మాలవీయాకు ఆయనహామీ ఇచ్చారు.

చిన్న మొత్తాల పొదుపుపథకాలకు చెల్లించే వడ్డీ రేటు తగ్గింపుపై ప్రభుత్వ ఉద్దేశ్య మేమిటని శ్రీ హనుమత్‌సింగ్, శ్రీ ఎ. ఎం. సింగ్, శ్రీ మాలవీయా ప్రశ్నించారు. దీనికి కారణంమల్లా ప్రయివేటు రంగానికి సహాయపడటమేనని, చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రయివేట్ రంగానికి పుత్కించడమేనని వారు అన్నారు.

21 వ తేదీతో చేనేత కార్మికుల ఆందోళన విరమణ

శ్రీ గౌరీనాథం ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జులై 19

రాష్ట్ర చేనేత సంఘం నిలుపు నమునరించి అన్ని చేనేత కేంద్రాలలో ఈనెల 15 వ తేదీనుండి ప్రారంభించిన రిలే నిరాహారదీక్షలను 21 వ తేదీతో ముగించాల్సిందిగా రాష్ట్ర కన్వీనర్ శ్రీ గౌరీనాథం నేడొక ప్రకటనలో చేనేత కార్మికులందరికి విజ్ఞప్తి చేశారు.

చేనేత పరిశ్రమలో సంక్షోభం ఏ స్థాయికి చేరుకుందో కార్మికులు వారంరోజులుగా చేపట్టిన ఆందోళనబట్టి ప్రభుత్వం అర్థం చేసుకోగలదని ఆశించాడు.

నేడు శాసనసభలో కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభ తీవ్రతను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. 30 లక్షలమంది చేనేత కార్మికులు నిరుద్యోగానికి గురౌతున్న పరిస్థితులను వివరించారని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమస్య సత్వరపరిష్కారానికి సభలో అన్ని పక్షాల వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందుపై చేనేత మంత్రి శ్రీ కె పులు సమాధాన మిచ్చారు.

మంత్రి పెల్లడించిన విషయాలు కాల్పనిక ఉపశాంతి తప్ప సంక్షోభ పరిష్కారానికి మార్గాలు కావు. అందువల్ల జాతీయ, అంతర్జాతీయ మార్కెట్‌లో చేనేత వస్త్ర విడుదలకు ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించడానికి కనీసమేమీ కమిటీ సిఫార్సులను అమలు జరపడం ఒక్కటే పరిష్కార మార్గమని శ్రీ గౌరీనాథం తెలియచేశారు.

దాని అమలుకు ప్రభుత్వం వెంటనే పూనుకోవడానికి భవిష్యత్ కార్యాచరణ త్వరితం చేయాల్సి వుంది అందుకు పన్న ద్వంగా పుండాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ వారం రోజుల పోరాటాన్ని విరమించిన కార్యకర్త లందరికీ అభినందనలు తెలియ చేశారు.

మచిలీపట్నంలో

మచిలీపట్నంలో చేనేత కార్మికుల రిలే నిరాహారదీక్ష నిన్న 3వ రోజుతో ప్రవేశించింది.

ఈనిరాహారదీక్షలో 27మందిపాల్గొన్నారు. వీరిలో శ్రీయుతులు దుర్గా కృపాకరరావు సోమ గోపాలకృష్ణమూర్తి, పుమిట్ల రామచంద్రరావు, నందం వెంకటేశ్వరరావు, యం. పూర్ణచంద్రరావు, బంకాడు సుబ్రహ్మణ్యేశ్వరరావు, బండారు సాంబశివరావు, అక్కుల వెంకటశివుడు, దుర్గ నాగేంద్రరావు, వాసా బసవ మా మిడుపాల, కట్టా నాగచంద్రహోసరావు, పి. చంద్రకాంతారావు, బి. జగపతిరావు, పి. సుబ్రహ్మణ్యం, వి. కోటేశ్వరయ్య, ఎర్రా రాయిరావు, గుత్తి పూర్ణచంద్రరావు, బట్టా నరసింహారావు, బట్టా బుచ్చిరస్వామి, బి. విశ్వనాథం, వి. నాగేంద్రం, యం. యశవంతరావు, జాగాబత్తుల సుబ్బాయయ్యడు, ఎర్రా గంగాధరరావు, కె. కోటేశ్వరరావు, డి. గంగరాజు, అక్కుల కృష్ణమూర్తి తదితరులు పుచ్చారు.

ఈ సందర్భంగా జనతా పార్టీ నాయకులు శ్రీ వి. నిరంజనరావు అధ్యక్షత వహించారు. అంతకు ముందు అక్కుల వెంకట శివుడు నాయకత్వాన 300 మంది చేనేత కార్మికులతో పెద్ద ప్రదర్శన జరిగింది.

చల్లపల్లిలో

చల్లపల్లిలో నిన్న 3 వ రోజున జరిగిన రిలే నిరాహార దీక్షలకు దివి తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ డి. పి. యస్. ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఈ నిరాహారదీక్షలో బొట్టు రాధాకృష్ణమూర్తి, జి. తమయ్య, కె.వాగేశ్వరరావు, యస్. నాగేంద్రం, యం. వెంకటేశ్వరరావు, టి. ముద్దుకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ

పెడన చేనేత ఉత్పత్తిదారుల అసోసియేషన్ ఆధ్వర్యాన మచిలీపట్నంలోని కోనేరు సెంటరులో పెద్ద బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు నరసంహారావు, పెట్ల కృపాకరరావు, రామానందరావు సుబ్బారావు, పేరిశెట్టి పానకాలు తదితరులు మాట్లాడారు.

చివరగా యస్. జి. వో నాయకుడు శ్రీ వి. రాధాకృష్ణమూర్తి చేనేత కార్మికుల కోర్కెలను జరుపుతూ మాట్లాడారు.

ఏలూరులో

రాష్ట్ర చేనేతకార్మిక నాయకత్వం నిలుపు నమునరించి పట్టణ చేనేత కార్మికులు కార్యాచరణ కమిటీని ఏర్పరచి తమ డిమాండ్ల సాధనకై ప్రారంభించిన ప్రత్యక్ష పోరాటంలో భాగంగా దక్ష కార్యక్రమంగా మూడు రోజుల్లో 76 మంది రిలే నిరాహార వ్రతాన్ని జిల్లా కలెక్టరు కార్యాలయం చేరువలో సాగించారు. ఈ కార్యక్రమంలో 16 మంది మహిళలుకూడా పాల్గొన్నారు.

నిరాహారవ్రత శిబిరం ముగింపు సందర్భంగా జరిగిన బహిరంగసభలో కాంగ్రెసు నాయకులు, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ యు లు ఆ ము దా ల అప్పలస్వామి, మడక అప్పలస్వామి, కొమ్మ రామచంద్రరావు, దోర వెంకటేశ్వరరావులు ప్రసంగిస్తూ కార్మికులు సాగిస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

పట్టణ ట్రేడ్‌యూనియన్ కౌన్సిలు కార్యదర్శి శ్రీ పూడి అప్పలస్వామి మాట్లాడుతూ ఈ కార్మికుల పోరాటానికి పట్టణ కార్మిక వర్గం తన అండదండలను అందచేస్తుందని హామీ యిచ్చారు.

సభాధ్యక్షులు,చేనేత నాయకులు శ్రీ కడుపు రాములు మాట్లాడుతూ పాలకవర్గాల ప్రభుత్వానికి జరిగిన విశదంగా విమర్శించారు. చేనేత సమస్యపై శివరామన్ కమిటి చేసిన సిఫార్సులు జనతా ప్రభుత్వ కార్యక్రమాలలో ఒక భాగమేనని, కాని ప్రభుత్వం మాత్రం ఉపేక్షిస్తూ వుండటం శోచనీయమన్నారు.

అలమూరులో

నాల్గవరోజు నిరాహారదీక్షలో అలమూరు, దుళ్ళ, మండపేట చేనేత కార్మికులు పాల్గొన్నారు.

శ్రీ పిల్లి వీరభద్రరావు, శ్రీపతిదొరతంగెట్టి శేషమ్మ నాయకత్వం వహించారు.ప్రదర్శన, సభకూడా జరిగాయి.

పల్నాడులో

రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నిలుపు నమునరించి పల్నాడు తాలూకా చేనేత కార్మికులు తమ డిమాండ్ల సాధనకై పల్నాడు తాలూకా తహశీల్దార్ కార్యాలయం ముందు విన్న ఉపవాస రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీ గోలి మేపయ్య నాయకత్వాన 10 మంది నిరాహారదీక్షలో పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలు ఇంకా కొనసాగుతాయి.

కనిగిరిలో

ప్రకాశంజిల్లా, కనిగిరిలో 19 వ తేదీన చేనేత కార్మికుల రిలే నిరాహారదీక్షలు వాయిదా రోజుకు చేరుకున్నాయి.

ఈ నిరాహార దీక్షలో యిదవల్లి కి చెందిన 16 మంది చేనేత కార్మికులు పాల్గొన్నారు.

విశాఖలో జూనియర్ డాక్టర్ల రిలే నిరశన

విశాఖపట్నం, జులై 19

ఇక్కడ కింగ్‌జార్జి ఆసుపత్రి జూనియర్ డాక్టర్లు నిన్నటి నుండి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించడంతో ఆందోళన రెండవదశకు చేరుకున్నది.

ఆసుపత్రివద్ద షామియానాపేసి నిరాహార దీక్ష ప్రారంభించారు. దీక్షలో డాక్టర్లు ఎ.పి. గిరి, అనందరావు, కె.ఎస్.ఎన్. స్వామిలు పాల్గొన్నారు.

జూనియర్ డాక్టర్లు ప్రారంభించిన సమ్మె మూడవ వారంలో ప్రవేశించింది. అసుపత్రిలో వని దాదాపు పూర్తిగా నిలిచిపోయింది. [వి.వి]

ఆయిల్ అన్వేషణ కాంట్రాక్టుల రద్దు

రెండు అమెరికా కంపెనీల నోటీసు

న్యూఢిల్లీ, జులై 13

పశ్చిమ బెంగాల్, ఒరిస్సా రాష్ట్రాలు, కచ్ ప్రాంతీర ప్రాంతాల శోధన ఆయిల్ కోసం అన్వేషణ జరుపుతున్న రెండు అమెరికా కంపెనీలు 1977 ఆగస్టు ఒకటవ తేదీ నుండి తమ కాంట్రాక్టులను రద్దు చేసుకోనున్నట్లు ఏకపక్షంగా నోటీసులు విచ్చాయని నేడు రాజ్యసభలో తెలియ చేయబడింది.

హిమాచల్ మంత్రిపై ప్రత్యర్థుల దాడి

సిమ్లా, జులై 19

స్థానిక మార్ అనే ప్రాంతంలో మొన్న సాయంత్రం తనపై జరిగిన దాడి రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నదని, వ్యక్తిగత నిందా ప్రచారం, బెదిరింపుల ద్వారా తనను అపఖ్యాతి పాలుచేసేందుకు ఒక పథకం ప్రకారం జరుపు జడింది హిమాచల్ ప్రదేశ్ పంచాయతిరాజ్ శాఖ స్టేట్ మంత్రి సుమారి శ్యామా శర్మ నేడు ప్రకటించారు.

సిద్ధాంతపరంగా తాను వ్యతిరేకిస్తున్న ఒక ప్రత్యేక రాజకీయ విధానాన్ని అనుసరించిన వలసిందిగా రాజకీయ ప్రత్యర్థులు ప్రత్యక్షంగానూ, పరోక్షం గానూ తనపై వత్తిడులు తెస్తున్నారని ఆమె విమర్శించారు.

తన రాజకీయ ప్రత్యర్థుల పేర్లను తెలుపుతూ, తన పనుల గురించి కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్, ఇతర కేంద్ర జనతాపార్టీ నాయకులకు సుమారి శ్యామా శర్మ తెలియ చేశారు.

ఈ సమస్యపై దిల్లీలో జరిపేందుకు రాష్ట్రప్రభుత్వం ఒక సీనియర్ పోలీసు అధికారిని నియమించింది. ఇది ఇలావుండగా సిమ్లాలో శాంతి భద్రతల పరిస్థితి క్షీణించటానికి నిరసనగా హిమాచల్ లోక్ సంఘర్ష సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ రమేశ్‌గుప్తా మార్ పోలీసుస్టేషను ముందు నిరాహార దీక్షను ప్రారంభించారు.

సుమారి శ్యామాశర్మపై దాడి జరిపిన వ్యక్తి రాష్ట్ర విద్యుత్ బోర్డులో జూనియర్ ఇంజనీరు అప్పిరుమహార్‌కహార్‌గా గుర్తించబడ్డారు.

కడపలో పి.జి. కోర్సులు ఆగస్టులోగా ప్రారంభించకపోతే ఆందోళన తప్పదు

విశ్వవిద్యాలయం పర్యవేక్షక ఉపసంఘానికి జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అల్టిమేటమ్; తీవ్ర ఐక్యాందోళనకై విద్యార్థులకు పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

కడప, జులై 19

కడపలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు ప్రారంభించే విషయంలో ఆగస్టు 5 లోగా విశ్వవిద్యాలయం నిర్ణయం తీసుకొనని పక్షంలో విద్యార్థులు ఆందోళనకు దిగక తప్పదని విద్యార్థులు తరపున కడప జిల్లా విద్యార్థి ఫెడరేషన్ విశ్వవిద్యాలయ పర్యవేక్షక సంఘానికి యీనెల 16 వ అల్టిమేటమ్ యిచ్చింది.

అవసరమయితే తీవ్ర ఆందోళనకుసిద్ధంగా వుండాలని విద్యార్థులకు ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

కడపలో 1977.78 విద్యా సంవత్సరంలో పి. జి. కోర్సులు ఏర్పాటుచేసే అవకాశాలను పర్యవేక్షించేందుకు నియమించిన విశ్వవిద్యాలయ ఉపసంఘాన్ని జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు యీ నెల 16 న కలుసుకొని కడపలో తక్షణమే పి. జి. కోర్సులు ప్రారంభించాలని కోరివెళ్ళారు.

దానిపై విశ్వవిద్యాలయం ఉపసంఘం నాయకులు శ్రీ అండాడు రత్నప్రభపతి మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి, విశ్వవిద్యాలయం వారు కూడా కడపలో పి. జి. కోర్సులు ప్రారంభించేందుకు ఆతురత పడుతున్నారని, అయితే విశ్వవిద్యాలయం గ్రాంట్ల పంపు అనుమతి రానందున అలస్యం జరుగుతున్నదని అన్నారు. పి. జి. కోర్సులు ఏర్పాటు చేయడంలోనున్న కాల్పనిక వసతి సదుపాయం దాదాపుగానుందని. అక్కడి పి. జి. కోర్సులు ప్రారంభించటానికి తమకేమీ అభ్యంతరం లేదనీ అన్నారు. అయితే యీ కోర్సులు ప్రారంభించాలంటే యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అనుమతి యివ్వవలసి వుంటుందనీ, అందుకొరకే తాను యీ నెల 27 న ఢిల్లీ వెళుతున్నానని, తాను తిరిగి వచ్చేవరకు విద్యార్థులు ఓర్పు వహించాలనీ కోరారు. వారి కోర్కెపై ఆగస్టు 5 వరకు యీ విషయమై ఎట్టి ఆందోళనకు దిగకుండా విద్యార్థులతరపున హామీ యిస్తూ విద్యార్థి ఫెడరేషన్ పై అల్టిమేటమ్ యిచ్చింది.

ఈ పరిస్థితులలో రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమం చేయడం చివరకు బలవంతంగా [illegible] చేయడం పంచి వ్యవహారం [illegible] పంపులు, అధికారులు అనధికారులు ఇంత వరకు అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియచేస్తూ, భవిష్యత్‌లో కూడా అదే సహకారం సహకారాలు అందించగలవని సంపూర్ణ విశ్వాసంతో తీవ్రతరమైన ఐక్య ఆందోళనకు సిద్ధంగా వుండాలని విద్యార్థులకు ఫెడరేషన్ విజ్ఞప్తి చేసింది.

రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జులై 19

జనతా, కాంగ్రెస్, మార్క్సిస్టు పార్టీలకు చెందిన ముగ్గురు రాజ్యసభ సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు. వారు డాక్టర్ మదన్ మోహన్ సింగ్ (జనతా) ప్రొఫెసర్ ఎస్. జి. రంగా (కాం) శ్రీ ఆనంద పట్టన్ (మార్క్సిస్టు).

కడపజిల్లాలో శిస్తు, రుణబకాయిలాల నిర్బంధ వసూళ్ళను ఆపాలి !

ముఖ్యమంత్రికి జిల్లా రైతు నాయకుల తంతి

కడప, జులై 19

కడప జిల్లాలో రైతాంగం నుండి నిర్బంధంగా భూమిశిస్తు, రుణాల బకాయిలను వసూలు చేయడాన్ని నిలుపు జేయాలని కోరుతూ కడప జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీజి. వెంకట్రామిరెడ్డి, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎన్. శివరామిరెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంకటరావుకు ఒక టెలిగ్రామ్ పంపారు.

వారు పంపిన టెలిగ్రామ్‌లో యిలా పేర్కొన్నారు:

రైతాంగం పర్యవసించలేక నిత్యనాశనం, ఎడువులు దొరకక అవసరమైన ఈనెలలో [illegible] జరపవలసి [illegible] చేయడం చివరకు బకాయిలు వసూలు చేయడం పంచి వ్యవహారాలు పాల్పడటం జరుగుతోంది.

ప్రజా ప్రభుత్వం. ప్రజాస్వామ్య ప్రభుత్వం అని చెప్పుకొని ఏ ప్రభుత్వమైనా యిలాంటి చర్యలను పాల్పడటం అనూహ్యమయినది, వ్యవసాయ పనులకు రుణ సౌకర్యాలు లేక రైతులు ఎంతో ఆందోళన చెందుతున్న రోజులలో ఈ నిర్బంధ వసూళ్ళను పూనుకోవడం - ఈ చేదింపు చర్యలను అపమని జరపాల్సిందిగా పంపిన అధికారులకు కూడా అసంతృప్తి కలిగిస్తోంది.

అందువల్ల ఈ జిల్లాలో నిర్బంధ వసూళ్ళను నిలిపివేసి వసూలు ప్రయోజనాలకు కూడా అవసరమయిన తమ ఉత్పత్తి కార్యక్రమాలను కొనసాగించేందుకు రైతాంగానికి మానసిక స్థైర్యతను కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము అని వారు పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ఐ. ఎఫ్. డబ్ల్యు. జె. 18 వ వార్షిక మహాసభ

హైదరాబాద్, జులై 19

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు 18 వ వార్షికమహాసభ ఆగస్టు 26 వ తేదీ నుండి 3 రోజులపాటు హైదరాబాద్‌లో జరుగుతుంది.

ఫెడరేషన్ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. ప్రభాకరరావు నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో పై విషయం తెలిపారు.

మహాసభ నిర్వహణకు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత తన ఆహ్వానసంఘం ఏర్పడింది. మహాసభను ప్రారంభించవలసిందిగా రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కోరినట్టారు.

మహాసభ సందర్భంగా ఒక పాదయాత్రను తీసుకువస్తారు. [illegible] ముఖ్యమంత్రి శ్రీ యం. జి. రామచంద్రన్ ఉపరూపా మహాసభలో ప్రసంగించేందుకు ఆహ్వానించడం జరిగింది. మహాసభకు 500 మంది ప్రతినిధులు హాజరుకానున్నారు అని ఆయన తెలిపారు.

మహాసభ నిర్వహణకు రాష్ట్ర సమాచారశాఖ మంత్రి శ్రీ పి. రంగారెడ్డి అధ్యక్షత తన ఆహ్వానసంఘం ఏర్పడింది. మహాసభను ప్రారంభించవలసిందిగా రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కోరినట్టార

మున్సుదయిన అన్నునులను
స్వతంత్ర అప్పు ప్రింటర్సు, విజయవాడ-4.

పెనుమత్స
తే. 16-7-77

నిర్యాణము

యార్లగడ్డ
పట్టాభిరామయ్యగారు

తే. 14.7.77 రాత్రి 11 గంటలకు స్వర్గస్థులయినారు.

పెదకళ్ళి తే. 24.7.77 ఆదివారం కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా పెనుమత్స గ్రామంలో మా స్వగృహమందు జరుగును.

ఇట్లు
భార్య: యార్లగడ్డ లక్ష్మీకాంతమ్మ
కొడుకులు: యార్లగడ్డ సత్యనారాయణ శ్రీరాములు; కుమార్తెలు: యార్లగడ్డ రాజగోపాలరావు వీరభద్రరావు, కొడుకు: డా॥ సీతారత్నం, సోదరాజ్యలక్ష్మి; కుమార్తె: కొడాలి అనసూయ; అల్లుడు: కొడాలి సుబ్బారావు; సోదరి: పైనేని లేపమ్మ; బావమరది: రత్నమ్మయ్య సుబియు మనుమలు, మనుమరాండ్రు.

అంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ,
పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ.

టెండరు నోటీసు

నెం. 976/డి4/77

ఈ దిగువ సంతకముదారునుండి పాత పీపాలు, సీసాలు, రాగి వైరు, వివిధ రకములయిన దస్తాలు, ప్లాస్టిక్ సామానులు, కార్బన్‌లు మొదలయిన సామానుల కొనుగోలునకు టెండరు పారములు కావలసినవారు రు. 10-40 లు ఎకౌంట్సు ఆఫీసరు, మిల్కు ప్రొడక్ట్సు ఫ్యాక్టరీ, విజయవాడ వారికి చెల్లింపు. 3-8-77 వ తేదీకోరకు అఫీసు పనివేళల్లో పొందవచ్చును. టెండరు పారములు ఒకటిని ఇంకొకటికి మార్చరాదు. జనరలు మేనేజరుగారు ఏ కారణము లేకయే టెండర్లు రద్దు చేయుటకు సర్వహక్కులు కలిగియున్నారు. టెండర్లు తీసుకొను తేదీలు, మరల అవి తెరచు తేదీలు కూడా మార్చుటకు జనరల్ మేనేజరుగారు హక్కులు కలిగియున్నారు.

జనరల్ మేనేజరు,
పాల ఉత్పత్తుల కర్మాగారము,
విజయవాడ.

చదవండి! చదివించండి!!

మార్క్స్, ఏంగెల్స్, లెనిన్ రచనలు

1. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ స్థూల చరిత్ర		9-00
2. సోవియట్ యూనియన్ కమ్యూనిస్టువార్షి- సంక్షిప్త చరిత్ర		5-00
3. కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ సంక్షిప్త చరిత్ర		0-50
4. సోవియట్ యూనియన్ సంక్షిప్త చరిత్ర		3-00
5. కమ్యూనిస్టు సమాజం గురించి - మార్క్స్- ఏంగెల్స్- లెనిన్		1-00
6. రాజ్యమూ - విప్లవమూ	లెనిన్	0.50
7. విప్లవ పదజాలం	,,	1-20
8. ప్రపంచ ప్రసంగంలో బాల్షివిక్ పరిపాలనా వ్యవస్థ	,,	1-40
9. కార్మికవర్గ అంతర్జాతీయత	,,	2-50
10 శాంతియుత సహజీవనం	,,	0-90
11. వర్గ పోరాట పథం	,,	1-50
12 రెండవ ఇంటర్నేషనల్ పతనం	,,	0-40
13. లెనిన్ గురించి అత్యంతమైన సంస్మరణలు		1-80
14 కమ్యూనిస్టుపార్టీ ప్రణాళిక - మార్క్స్- ఏంగెల్స్		0-50
15. వలసవిధానం వ్యాసావళి - మార్క్స్- ఏంగెల్స్		2-40
16. బర్లిన్‌లో రైతు యుద్ధం	ఏంగెల్స్	1-70
17. వేతన వ్యవస్థ	ఏంగెల్స్	0-40
18. అమ్మ	మక్సిమ్ గోర్కి	5-00
19 నా బాల్యం	,,	5-50
20. నా బాల్య నేస్తం	,,	3-20
21. నా విశ్వవిద్యాలయాలు	,,	1-70
22. నిత్యజీవితంలో భౌతికశాస్త్రం I, II భాగాలు యాకోవ్ పెరెల్మాన్	Set	11-00

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
చంద్రం బిల్డింగ్స్ : : విజయవాడ-520004

★

విశాలాంధ్ర బుక్ హౌస్
విజయవాడ, హైదరాబాద్, విశాఖపట్టణం,
అనంతపురం, తిరుపతి, వరంగల్

హైకోర్టులలో 67 జడ్జీ పదవుల ఖాళీలు

కేంద్ర న్యాయమంత్రి చెల్లడి

న్యూఢిల్లీ, జులై 19

1977 జులై 1 వ తేదీకి హైకోర్టు న్యాయమూర్తుల ఖాళీలు 67 వున్నాయని, వాటిని భర్తీ చేయవలసి వుందని న్యాయ శాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

అత్యధిక సంఖ్యలో కేసులు విచారణ జరగకుండా వుండిపోయాయని శ్రీ ఎస్. పి. ముఖర్జీ, హెచ్. తదితరుల విమర్శలకు సమాధానం యిస్తూ అందుకు ప్రధాన కారణం హైకోర్టులకు తగు సంఖ్యలో జడ్జీలను నియమించకపోవడమేనని, అనేక సంవత్సరాలుగా అలహాబాదు హైకోర్టులో 11 ఖాళీలు అలాగే వుండి పోయాయని చెప్పారు.

ప్రస్తుతం వున్న అన్ని ఖాళీలను పూర్తి చెయ్యడమే కాకుండా, కేసులు నిలిచిపోవడానికి కారణాలు పరిశీలించి, అదనపు జడ్జీలను, తాత్కాలిక జడ్జీలను నియమించడం ద్వారా కేసులు పూర్తి అయేట్లు చూడ్డం ప్రభుత్వం విధానం అని చెప్పారు.

42 వ రాజ్యాంగ సవరణ మేరకు ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేస్తే, నిలిచి వున్న కేసులను త్వరగా పూర్తి చెయ్యడానికి తోడ్పడుతుందని శ్రీమతి యస్. యస్. అధివారేకర్, శ్రీమతి మార్గరెట్ ఆల్వాలకు సమాధానంగా చెప్పారు.

హైకోర్టు జడ్జీల సగటున సంవత్సరానికి 650 కేసుల తీర్పు చెబుతారు. కలకత్తా హైకోర్టులో నూ చాలా ఖాళీలు వున్నాయి. ప్రభుత్వం ఇటీవల ఐదుగురు జడ్జీలను. వారిలో యిద్దరు మహిళలుకూడా నియమించిన్నారు.

త్వరలోనే హైకోర్టులలోవున్న జడ్జీల ఖాళీలను పూర్తి చేసేట్లు చేస్తామని చెప్పారు.

పోలీసుల అజాగ్రత్త వల్లనే ఢిల్లీ కత్తి సారా దుర్ఘటన

రాజ్యసభలో శ్రీ చరణ్‌సింగ్

న్యూఢిల్లీ, జులై 19

పోలీసులు మరింత అప్రమత్తంగా వుండి వుట్లయితే ఇటీవల ఢిల్లీలో కత్తిసారా విషాద ఘటన జరగకుండా నివారించబడి వుండేదని హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ నిన్న రాజ్యసభలో చెప్పారు.

ఈనెల 13 న ఢిల్లీలోని రామేశ్వరీ నెహ్రూ నగర్, వృద్ధ ప్రాంతాలలో జరిగిన కత్తి సారా దుర్ఘటనపై శ్రీమతి లక్ష్మీ దండావత్ ప్రశ్నలకు యిచ్చిన సావధాన నోటీసులకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ కత్తి సారా ఘటనకు 50 మంది గురయ్యారని, అందులో 21 మంది మరణించారని, ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నమోదు చేసిన 35 కేసుల దర్యాప్తును ఢిల్లీ పోలీసు క్రైం బ్రాంచికి అప్పగించడం జరిగిందన్నారు.

ఈ సందర్భంగా పోస్టు టాంక్ రోడ్ సబ్‌ఇన్స్పెక్టర్, నలుగురు కానిస్టేబుళ్ళు సస్పెండ్ చేయబడ్డారని ఆయన తెలిపారు.

ఒక సబ్‌ఇన్స్పెక్టర్, ఒక అసిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్, 10 మంది కాన్‌స్టేబుల్సు పోస్టుటాంక్ రోడ్డునుండి బదిలీ చేయబడ్డారని కూడా ఆయన తెలిపారు.

రేడియో

గురువారం . జులై 21
శక 1899 .. ఆషాఢ 30

హైదరాబాద్-ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం: 6.55 వరంగల్ జిల్లా సమాచార లేఖ: 7 30 సంస్కృత వరదవాణి: 7.45 చిత్రకీమ: 8.30 పేకేజ్ టూర్ సాహెబ్: నాదస్వరం: 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11 30 ప్రాథమిక పాఠశాలలకు: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 కర్ణాటక సంగీతం: 1.10 హిందీ పాఠం: 2 10 హైస్కూళ్ళకు: 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 30 వాద్య గోష్ఠి: 3 00 రాధా మాధవీయం - నాటిక: 8 15 పురేరియా కారణాలు, నివారణ: 8.45 జానపద గేయాలు: 9.30 నాటిక: 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం: 6.55 జిల్లా సమాచార లేఖ: 7.15 వెలుగుబాట, అరిత సంగీతం: 7.45 చిత్రతరంగిణి: 8 30 పేకేజ్ టైదులు సాహెబ్: నాదస్వరం: 9 00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11 30 ప్రాథమిక పాఠశాలలకు: 11 45 ఉన్నత పాఠశాలలకు: 12 05 పేకేజ్ టైదులు సాహెబ్: నాదస్వరం: 2 10 హైస్కూళ్ళకు: 2 30 ప్రసార సమాప్తి

ప్రసారము III

5 30 చిత్రతరంగిణి: 8 00 రాధా మాధవీయం - నాటిక: 9 30 నాటిక: 10 30 ప్రసార సమాప్తి.

రహస్య నాగాల రాజకీయ సంస్థకు జనతా పార్టీ క్రియాశీల సహకారం

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పంత్ విమర్శ

గౌహతి, జులై 19

"రహస్య నాగాల రాజకీయ విభాగమైన నాగాలాండ్" "ఐక్య ప్రజాతంత్ర సంఘటనకు" జనతాపార్టీ క్రియాశీలసహకారం అందచేస్తున్నందుకు ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సి. పంత్ నిన్న విమర్శించారు.

నాగాలాండులో ఐక్యప్రజాతంత్ర సంఘటన తన ఏడేండ్లుగా ఎన్నికయ్యేటట్లుచేసి కొడుతూ, ఆ సంస్థకు ఆ పేరుకు హామీలు యివ్వడంవల్ల శీఘ్ర పరిణామాలు సంభవిస్తాయని, దీనిని అడ్డుకోగల తీసుకొని ఉగ్రవాద శక్తులు పరిహద్దు రాష్ట్రాలలో విచ్ఛిన్న ధోరణులు రెచ్చగొట్టేందుకు వినియోగించుకుంటారని శ్రీ పంత్ పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈశాన్య ప్రాంతంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి పరిశీలనకు శ్రీయుతులు పంత్, మరో ఇద్దరు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ హెచ్. సీ. అస్థంగ్, యస్. ఎం హస్మీ (ఉభయులు ఎం పి.లు) నిన్న యిక్కడికి వచ్చారు. వారు అస్సాం, మేఘాలయ ముఖ్యమంత్రులను. పార్టీ అధ్యక్షులను, నాగాలాండ్, మణిపూర్ పి.సి.సి. అధ్యక్షులను కలుసుకున్నారు.

మణిపూర్ పరిహద్దు ప్రాంతాల్లో తిరిగి తిరుగుబాటుదారులను కలుసుకున్నందుకు పంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అరాజకం, గందరగోళం ఏర్పడకుండా, వెంటనే చట్టవిరుద్ధ చర్యలను నిలుపు చెయ్యవలసిందిగా కోరారు.

మణిపూర్‌లో జనతా ప్రభుత్వం ఏర్పాటుచేసిన తరువాత ఆ రాష్ట్రం యింపుచాడుల ప్రభుత్వమనీ ఆయన వర్ణించారు. జనతాపార్టీ ఒక వైపున ఫిరాయింపులను అరికట్టేందుకు చట్టం తీసుకువస్తానని చెబుతూనే, రెండవ వైపున తన రాజకీయ ప్రయోజనాల కోసం ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని చెప్పారు.

ఈశాన్య ప్రాంతంలోని సంక్లిష్ట రాజకీయాలను అన్ని జాతీయ పార్టీలు దృఢత్వంగా పరిగణనలోకి తీసుకోవాలని చెబుతూ, ఆ ప్రాంతం అంతటిలోను కాంగ్రెస్ భావ సమైక్యతను నెలకొల్పుతానని చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల సంస్థకు భారీ నష్టాలు

హైదరాబాద్, జులై 19

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ పరిశ్రమల కార్పొరేషన్‌కు 1968-69 నుండి 1977-78 వరకు పది సంవత్సరాలలో మూడు సంవత్సరాలు మినహా మిగతా సంవత్సరాలలో పెద్దమొత్తాన నష్టాలు వచ్చాయి.

1968.69 లో రు. 43 036లు, 1976.77 లో రు. 18 000, 1977.78 లో రు. 29 41 లక్షల [అంతకా] లాభాలు వచ్చాయి.

1969 70 నుండి 1975.76 వరకు వరుసగా 21 లక్షల 14 వేల 392, రు. 55 లక్షల 71 వేల 831, రు. 35 లక్షల 93 వేల 988 రు. 46 లక్షల 3 వేల 503 లు, రు. 44 లక్షల 34 వేల 628లు రు. 44 లక్షల 32 వేల 176 లు, రు 46 లక్షల 86 వేల 021 లు నష్టం వచ్చింది.

నిన్న శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో గృహనిర్మాణశాఖామంత్రి శ్రీ ధర్మారెడ్డి శ్రీ వెంకటరత్నం ప్రశ్నకు సమాధానంగా పై విషయాన్ని తెలియజేశారు.

వ్యవసాయాశాఖ నుండి యంత్రాలను, సిబ్బందిని బదిలీ చేయడం. వ్యవసాయాశాఖకు చెందిన పాత యంత్రాలు, చెడిపోయిన యంత్రాలపై ధర్నీలు ప్రకటించడం, వాటిని అధికంగా లాభసాటిగా కార్పొరేషన్ వినియోగించుకోకపోవడంనష్టాలకు కారణాలని ఆయన అన్నారు.

వై. ఎస్. కాలేజీ ప్రిన్సిపాల్ మృతి

నర్సాపురం, జులై 19

పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం శ్రీ వై. ఎస్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ భమిడిపాటి కామేశ్వరరావు హృద్రోగంతో జులై 13 న మృతిచెందారు.

వీరు 10 నెలల క్రితం నర్సాపురం కాలేజీలో చేరారు. వీరి వయస్సు 53 సంవత్సరాలు. సంతాపంగా కాలేజికి రెండు రోజులు సెలవు ప్రకటించారు. (వి. వి.)

కాకినాడలో వైద్య ఉద్యోగుల ప్రదర్శన

కాకినాడ, జులై 19

వైద్య ఉద్యోగుల రాష్ట్రసంఘం పిలుపు మేరకు కాకినాడ జనరల్ ఆస్పత్రి వైద్య ఉద్యోగులసంఘం ఆధ్వర్యాన ట్రేడ్ యూనియన్ హక్కుల పునరుద్ధరణ, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారాన్ని డిమాండు చేస్తూ వైద్య ఉద్యోగులందరూ తమ కార్యాలయం ముందు గత మూడు రోజులనుండి నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.

ప్రతి దినం ఉదయం యీ నిరసన ప్రదర్శనలు నిరవధికంగా రాష్ట్రసంఘం ఆదేశం వచ్చు వరకు జరుపుటకు స్థానిక సంఘం నిర్ణయించింది.

సార్జెంట్ అక్రమ చర్య

కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సార్జెంటు సాగిస్తున్న అక్రమ, అనవసర చర్యలను స్థానిక అధికారుల దృష్టికి వైద్య ఉద్యోగుల సంఘం తీసుకువచ్చింది. ఇందుకు ప్రతీకార చర్యగా సార్జెంటు కొంది మంది తన అనుయాయుల సహకారంతో ప్రశాంత వాతావరణంలో అశాంతిని రెచ్చగొట్టారు. ఇందుకు నిరసనగా సుమారు 200 మంది వైద్య ఉద్యోగులు యూనియను ఆధ్వర్యాన 29-6-77 ఉదయం నిరసన ప్రదర్శన జరిపారు.

అధికారులు వాస్తవాన్ని గుర్తించి సార్జెంటు అక్రమ చర్యలు సాగకుండా చర్య తీసుకున్నారు.

మచిలీపట్నంలో క్షీణించిన పారిశుధ్య పరిస్థితి

(విశాలాంధ్ర విలేకరి)

మచిలీపట్నం, జులై 19

మచిలీపట్నంలో పారిశుధ్య పరిస్థితి అతి దయనీయంగా వున్నందున వెంటనే మున్సిపల్ అధికారులు లగుపర్యటన తీసుకొని కలరాలాంటి అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదాన్ని నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా యిక్కడి ప్రజలు కోరుతున్నారు.

పట్టణంలో పారిశుధ్య పరిస్థితి పైనపేర్కొన్న విధంగా యిక్కడి మున్సిపల్ అధికారులు పెడచెవిన పెడుతున్నారు. ముఖ్యంగా యిక్కడి ప్రభుత్వం రాంజి హైస్కూలు పరిసరాలలో పారిశుధ్య పరిస్థితి ఏమీ లేదు.

పబ్లిక్ లెట్రిన్స్ లేనందువల్ల చుట్టుప్రక్కల ప్రజానీకం పాఠశాల ఆవరణలన్నిటిని అపరిశుభ్రం చేస్తున్నారు. పలితంగా పాఠశాలకు వెళ్ళే విద్యార్థులకు, ఆ దారినవెళ్ళేవారికి చాలా అసౌకర్యంగా వుంది. అంతేగాక విద్యార్థులకు, టీచర్లకు, స్థానిక ప్రజలకు పెద్ద తలనొప్పిగా తయారైంది. ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయినందున భరించలేని స్థితిలో వున్నారు.

పెద్దాపురం తాలూకాలో తీవ్ర అనావృష్టి పరిస్థితులు

మార్కాపురం, జులై 19

ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకాలో యింతవరకు వర్షాలు పడక, అక్కడక్కడ పడినా చాలా చెదురు మదురుగా బహుస్వల్పంగానే పడినందున పైర్ల పరిస్థితి చాలా గడ్డుగా తయారైంది. అప్పుడే కరువు రక్కసి కాలూనినట్లుంది.

ముంగారు పైరులన్నీ వేయాల్సిన తరుణం యిది. ఎక్కడన్నా తడిగా పొడిగా మాత్రమే వర్షం పడినా పదును కానందున ఏ పైరూ వేయలేదు.

మోట బావుల క్రింది వేసిన నజ్జబొన్న పైర్లు ఎండిపోతున్నాయి. బావులలో నీరు లేదు. ఒక్క పూట తాగేందుకు కూడా నీరు చాలటం లేదు.

పశువులు కూడా కాక, పైరులు పడక, ఎటు చూసినా నీళ్ళు కనపడక వ్యవసాయ కార్మికులకు పొత్తిగా పనులు లేకుండా పోయాయి.

ఈ గడ్డు పరిస్థితికి తోడు ధరలు విపరీతంగా మండిపోతూ రోజు రోజుకూ పెరుగుతున్నాయి. పేద, మధ్య తరగతి జనం యీ కరువు ధరల బరువు మోయలేక ఈ సంవత్సరం యిప్పుడే అవస్థలకు గురవుతున్నారు.

బోడిబండల పలకల కార్మికుల సమ్మె కొనసాగింపు

మార్కాపురం, జులై 19

ప్రకాశం జిల్లా మార్కాపురం తాలూకా పరిశ్రమలో పనిచేసే బోడిబండల కార్మికులు గత నెల 29 నుండి తమ వేతనాల పెంపు కొరకై సమ్మె చేస్తున్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికై జిల్లా పారిశ్రామిక సంబంధాలాధికారి, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారి (ఒంగోలు) యజమానులు, కార్మికుల సంయుక్త సమావేశం ఏర్పాటుచేశారు.

యజమానులు మొండి వైఖరి నవలంబించడంవల్ల సమ్మె కొనసాగింపక కార్మికులకు తప్పలేదు. ఇప్పటికి 18 రోజులు నుండి కార్మికులు ఐక్యంగా నిలిచి సమ్మె కొనసాగిస్తున్నారు.

కార్మికులకు ఇతరత్రా పనులు కూడా అందించకుండా యజమానులు యిబ్బందులు పెడుతున్నప్పటికీ కార్మికులు ఐక్యంగా నిలబడి సమ్మె చేస్తున్నారు. (వి. వి.)

ఉప్పుటేరు ఫారెస్టు భూముల్లో సర్వేరాళ్లు గల్లంతు!

నాగిడిపాలెం ఫిషర్‌మెన్ సహకార సొసైటికి భూములు దక్కకుండా కుట్ర!

(విశాలాంధ్ర విలేకరి)

భీమవరం జులై 19

భీమవరం తాలూకాలో పశ్చిమగోదావరి జిల్లా ఎలీనూరులోని ఉప్పుటేరు రిజర్వు ఫారెస్టులో కంపార్టుమెంటు 6, 7, 8కి చెందినభూములో ప్రభుత్వం సర్వేచేసి పాతిన రాళ్ళు గల్లంతయ్యాయి.

మొత్తం 1286 ఎకరాలు యీ భూమి 1959 లో రిజర్వుడు చేయబడి నిర్మాణయత్నంగా పనిచేస్తున్న నాగిడిపాలెం ఫిషర్‌మెన్‌పీల్లు లేబరు కోఆపరేటివ్ సొసైటీ కృషి చేసి లీజుకు తెచ్చుకొంది.

అందులో వెయ్యి ఎకరాలను ప్రభుత్వం అసొసైటికి అప్పగించి, సర్వేచేసి యీరాళ్లు పాతించింది. మిగిలిన 286 ఎకరాల భూమిని కూడా సొసైటీకి అప్పగించేందుకు ప్రభుత్వం నుండి అర్జీలు వస్తుండగా యీ రాళ్లు గల్లంతయ్యాయి. ఇది స్థానికకరణం ఓలేటి వెంకట్రావు, గారి నాగిడి లక్ష్మణరావుకలసి భూములు సొసైటీ పక్షానికి దక్కకుండా చేసేందుకు పన్నిన పన్నాగం. ఈ భూములపై స్థానిక కరణం యితరులకు లేనిపోని చెప్తూ కృషిదిల్లాకు వెళ్ళిన వారికి ఎకరం రు 300లు అమ్ముతూ దొంగ ఫేమిలీయిస్ చేస్తున్నారు.

అకారణంగానే ఈ ఇద్దరూ మరికొందరు కలసి రాళ్లు గలంతు చేసినందుకు పై అధికారులు వెంటనే కలుగజేసుకొని, వారిపై తగిన చర్యతీసుకొనవలసిందిగా సత్యులు కోరుతున్నారు.

వర్క్ ఇన్‌స్పెక్టర్స్‌గా శానిటరీ మేస్త్రీల పరిగణనకై విజ్ఞప్తి

విజయవాడ, జులై 18

కృష్ణా జిల్లా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న శానిటరీ మేస్త్రీలను వర్క్ ఇన్‌స్పెక్టర్‌గా పరిగణించాలని జిల్లా శానిటరీ మేస్త్రీల అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది.

అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. వరదయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ పి. హెచ్. వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా శ్రీ యం. డి. ఖాన్, సహాయ కార్యదర్శిగా శ్రీ కె. సాంబశివరావులు ఎన్నికయ్యారు.

రేపటి విడుదల!
ఈదిగువ కేంద్రములలో ఉదయం గం. 9.30 కె ఆటతో

విజయవాడ	....	మేనక 35 M M. (A C.)
విజయవాడ	....	శేషమహల్ (A C.)
గుంటూరు	....	శేషమహల్
గుంటూరు	....	కృష్ణాపిక్చర్స్‌ప్యాలెస్
విశాఖపట్టణం	....	దసపల్లా చిత్రాలయ
విశాఖపట్టణం	....	మనోరమ థియేటర్
విజయనగరం	....	న్యూపూర్ణా థియేటర్
అనకాపల్లి	....	సత్యనారాయణటాకీస్
కాకినాడ	....	విజయాటాకీస్
కాకినాడ	....	థియేటర్ స్వప్న (A C.)
అమలాపురం	....	వెంకటేశ్వరా టాకీస్
రాజమండ్రి	....	వీరభద్రా పిక్చర్స్‌ప్యాలెస్
రాజమండ్రి	....	ఊర్వశి (A C.) థియేటర్
ఏలూరు	....	పాండురంగాపిక్చర్స్‌ప్యాలెస్
ఏలూరు	....	అంబికా ఎయిర్‌కూల్డ్
భీమవరం	....	గోవర్ధన్ పిక్చర్ ప్యాలెస్
భీమవరం	....	పద్మశ్రీటాకీస్
తణుకు	....	రాయల్‌టాకీస్
తణుకు	....	వెంకట్రామయ్యటాకీస్
తాడేపల్లిగూడెం	....	కృష్ణబాలాజీ
మచిలీపట్నం	....	లక్ష్మీటాకీస్
గుడివాడ	....	భాస్కరటాకీస్
ఒంగోలు	....	తులసీరామ్ పెరడైజ్
తెనాలి	....	గెయిటీ థియేటర్
నెల్లూరు	....	రంగమహల్
నెల్లూరు	....	శ్రీరామ్ (A. C.) థియేటర్
బాపట్ల	....	శ్రీనివాసా థియేటర్
నిడదవోలు	....	మల్లేశ్వరీ టాకీస్
నిడదవోలు	....	వీరభద్ర టాకీస్
శ్రీకాకుళం	....	మురళీ టాకీస్
*	*	*
తిరుపతి	....	మినిప్రతాప్
తిరుపతి	....	ప్రతాప్ టాకీస్
చిత్తూరు	....	గురునాథ్
కర్నూలు	....	శ్రీరామ్ 70 M. M.
కడప	....	బాలాజీ
అనంతపూర్	....	నీలం
బళ్ళారి	....	రాయల్
*	*	*
హైదరాబాద్	....	శాంతి
హైదరాబాద్	....	కమల్
హైదరాబాద్	....	విహార
హైదరాబాద్	....	శోభనా
సికింద్రాబాద్	....	రాజేశ్వరి
వరంగల్	....	కృష్ణ కళామందిర్
ఖమ్మం	....	సుందర్ మహల్

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: ఎ. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004 R. NO 3118 57.